నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం | మార్చి 07, 2024 | www.navatelangana.com

జాతీయ పోటీలకు జిల్లా క్రీడాకారిణి



నవ తెలంగాణ- చిట్యాల టౌన్

మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన మర్రి కల్పన సీనియర్ జాతీయస్థాయి మహిళల హాకీ పోటీలకు ఎంపికైందని బుధవారం నల్లగొండ జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కూతురు శ్రీనివాస్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి ఇమామ్ కరీం తెలిపారు. ఫిబ్రవరి నెలలో వనపర్తి లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచి మార్చ్ 13 నుండి 22 వరకు మహారాష్ట్ర లోని పూణేలో జరిగే జాతీయస్థాయి హాకీ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది. మర్రి కల్పన ప్రస్తుతం రామన్నపేట డిగ్రీ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతుంది. మర్రి కల్పన ఎంపిక పట్ల ఉరుమడ్ల గ్రామ ప్రజలు, అసోసియేషన్ సభ్యులు, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలి

నవతెలంగాణ - చండూరు



మహిళలు, అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండాలి అని సూపర్ వైజర్ సుజాత అన్నారు. బుధవారం మండలంలోని కస్తాల గ్రామంలోని అంగన్వా సెంటర్లో "మహిళ దినోత్సవం" సందర్భంగా మహిళ సాధికారత గురించి, మహిళలు,పురుషలతో సమునంగా ప్రతి మహిళ అన్ని అధికారాలు కలిగి ఉండాలని, మహిళలు, స్వతగా నిర్ణయాలు తీసుకునే విధంగా ముందుకు సాగాలని ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో , సెక్రటరీ అనిల్ అంగన్వాడి టీబర్ల కళ్యాణి, పదక, నాగమణి మహిళలు పాల్గొన్నారు.



అలుముకున్న కరువు ఛాయలు

- పడిపోయిన భూగర్భజలాలు
- పశువులు, గొర్రెలకు మేతగా మారిన పొలాలు
- పెట్టుబడి పెరిగి అప్పుల పాలవుతున్న రైతులు

వర్షా భావ పరిస్థితుల వల్ల నల్లగొండ ఉమ్మడి జిల్లాలో కరువు ఛాయలు అమలుకున్నాయి. వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు అడుగంటడంతో సాగుకు నీరందడంలేదు. దీంతో జిల్లాలో ఈ యాసంగిలో సాగు చేసిన పంటలో సగం వరకు ఎండిపోయి పశువులకు, గొర్రెలకు మేతగా మారుతోంది. సాగర్ ఆయకట్టులోనూ ఇదే పరిస్థితి ఉంది. సాగర్ ఎడమకాల్వ ద్వారా ఒక్క తడైనా నీళ్లు వస్తాయనకున్న రైతుల ఆశలు అడియాశలయ్యాయి. చేతికొచ్చే దశలో పంటలు ఎండిపోతుండడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.

నవతెలంగాణ- నల్లగొండ టౌన్

భూగర్భ జలాలు అడుగంటడంతో వందల ఎకరాల్లో పొట్ట దశలో ఉన్న వరి చేలు ఎండి పోతున్నాయి. చేతికొచ్చే దశలో ఉన్న పంటను కాపాడుకునేందుకు కొందరు రైతులు అదనంగా బోర్లు వేస్తున్నారు. మరి కొందరు రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేందుకు ప్రయత్నిస్తున్నారు. వాటిని కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. నల్లగొండ జిల్లాకేంద్ర సమీపంలోని కేశరాజుపల్లిలో రైతులు పంటలను కాపాడుకునేందుకు ట్యాంకర్లద్వారా నీటిని పెడుతున్నారు. బోర్లు వేసినా పడకపోవడం, ట్యాంకర్ల కిరాయిలు రైతులపై అదనపు భారంగా మారాయి. దీంతో పెట్టుబడులు తడిసి మోపెడవుతున్నాయి.

తగ్గిన భూగర్భ జలాలు...

జిల్లాలో గతేడాది 5.27 మీటర్ల లోతులో ఉన్న భూగర్భ జలాలు.. ఈసారి 8.68 మీటర్ల లోతుకు పడిపోయాయి. గతేడాదితో పోల్చితే ఈసారి 3.40 మీటర్ల లోతుకు పోయాయి. సూర్యాపేట జిల్లాలో 4.49 మీటర్ల లోతులో ఉండగా, ఈసారి మీటర్ల లోతుకు పడిపోయాయి.

అప్పుల పాలవుతున్న రైతులు...

నల్లగొండ జిల్లాలో యాసంగిలో సాధారణ వరి సాగు 5.40 లక్షల ఎకరాలు కాగా, ఈసారి 4.20 లక్షల ఎకరాలకు తగ్గింది. సూర్యాపేట జిల్లాలో సాధారణంగా యాసంగిలో 4.60 లక్షల ఎకరాల్లో ఎకరాల్లో వరి సాగు అవుతుండగా, ఈసారి అది 3.81 లక్షల ఎకరాలకు తగ్గిపోయింది. సాగర్ ఆయకట్టులో సాగుకు నీటి విడుదల లేకపోవడంతో బోర్లు, బావుల ఆధారంగానే రైతులు వరి సాగు చేశారు. బోర్లు పోస్తాయని ఆశించి పంటలు సాగు చేసినా, భూగర్భ జలాలు పడిపోవడంతో బోర్ల నుంచి నీరు రావడం లేదు. దీంతో అప్పులు చేసి సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి. సంస్థాన్‌నారాయణపురం మండలంలో పంటపొలాలు ఎండిపోవడంతో గొర్రెలు, మేకలను మేపుతున్నారు. నకిరేకల్, మిర్యాలగూడ, నాంపల్లి, సంస్థాన్‌నారాయణపురం, తదితర మండలాల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. పంటలు ఎండిపోతుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కొంతమంది రైతులు పెట్టిన పెట్టుబడిని.. చెల్లించేందుకు రైతులు మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి దాపురించింది.

బోర్ల రాంరెడ్డి కష్టాలు మళ్లీ షురూ...

నల్లగొండ మండలం ముషంపల్లి బోర్ల రాంరెడ్డి కష్టాలు మళ్లీ షురూ అయ్యాయి. ఆనాడు ఉమ్మడి ఆంధ్ర పాలనలో నీళ్ల కోసం 100 పైన బోర్లు వేసిన రైతుగా బోర్ల రాంరెడ్డి చాలా ఫేమస్ అయ్యాడు. నీటి ఎద్దడితో ముషంపల్లిలో బోర్ల రాంరెడ్డి ఒక్కడే 6 బోర్లు వేయగా నల్లగొండ జిల్లాలో రైతులు లక్షల రూపాయలు ఖర్చు చేసి వందల బోర్లు వేస్తున్నారు. దీంతో నల్లగొండ ముషంపల్లి బోర్ల రాంరెడ్డి కష్టాలు మళ్లీ షురూ అయ్యాయి.



మంత్రులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు భరోసా ఇవ్వాలి

- ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎండిపోయిన పంట పొలాలను మంత్రులు క్షేత్రశాలలో పర్యటించి రైతులకు భరోసా కల్పించి నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని జప్తి వీరప్ప గూడెం, అన్నారం గ్రామాలలో నీరులేక ఎండిపోయిన పంటపొలాలు ఆ పార్టీ బృందం పరిశీలించింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండల్లోనూ అనేక గ్రామాలలో వేలాది ఎకరాలు పంట చేతికందే సమయంలో పూర్తిగా ఎండిపోయిందన్నారు. ముఖ్యంగా వరి పంటలు రైతులకు కోతకు వచ్చే దశలో, మరికొన్ని పాలు పోసుకొని ఈనే దశలో ఈ రకంగా పంటలు ఎండిపోయాయన్నారు. ఎకరాకు 25 వేల నుంచి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు దిక్కుతోచనే పరిస్థితిలో అప్పుల బాధలతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కౌలు రైతుల పరిస్థితి ఘోరంగా ఉందన్నారు. అదేవిధంగా నియోజకవర్గం లో అన్ని గ్రామ పంచాయతీలలో తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరం నుండి తాగునీరు ట్యాంకర్ల ద్వారా తీసుకొచ్చి దాహం తీర్చుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగము, మంత్రులు,ప్రభుత్వ అధికారులు తక్షణమే ప్రత్యేక సమావేశం నిర్వహించి ముఖ్యంగా వ్యవసాయ, రెవెన్యూ అధికారులు కలిసి ఎండిపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపించాలన్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం మండల స్థాయి అధికారులు స్పెషల్ అధికారులు గ్రామా కార్యదర్శులతో సమావేశం నిర్వహించి టాంకర్ల ద్వారా తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాల్లోనూ పూర్తిస్థాయిలో రెండు పూటలా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,రైతు సంఘం నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, శ్రీను, నాగయ్య, నాగరాజు, రవి రైతులు పాల్గొన్నారు.

కరువులో రైతాంగాన్ని ఆదుకోవాలి

- సాగునీటి ప్రాజెక్టుల త్వరితగతిన పూర్తి చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నవ తెలంగాణ - నాంపల్లి

కరువులో రైతాంగాన్ని ఆదుకోవాలని, నల్లగొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టుల త్వరితగతిన పూర్తి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నాంపల్లి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆరుగాలం కష్టించి సాగు చేసిన వ్యవసాయ పంటలు అర్ధాంతరంగా ఎండిపోతున్నాయని పాలకులకు ముందు చూపు లేకపోవడం వల్లనే ఈ గతి దాపురించిందన్నారు. కరువు బారిన పడిన రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా ముఖ్యంగా మునుగోడు, దేవరకొండ తీవ్ర కరువు పరిస్థితులు ఎదుర్కొంటున్నాయని పశుపక్షాదులకు నీళ్ల లేక, వేసిన పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలయితున్నారని అన్నారు. గత ప్రభుత్వం ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తిచేయక పోవడం కనీస నిధులు కేటాయించకపోవడం అన్యాయమన్నారు. సాగర్ కాలువ ద్వారా చెరువులు, కుంటలు నింపినట్లయితే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. కిష్టరాయన్ పల్లి, చర్లగూడెం ప్రాజెక్టులకు నీళ్ల ఎక్కడి నుంచి తెస్తారో స్పష్టత నివ్వాలని అన్నారు. గత ప్రభుత్వాలు రైతాంగ సమస్యల పట్ల, సాగునీటి ప్రాజెక్టుల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం వహించారని అన్నారు. ఇప్పటికైనా పాలకులు డిపిఆర్ ప్రకటించి నిధులు కేటాయించి త్వరితగతిన ప్రాజెక్టులు పూర్తిచేసి సాగు, తాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కొన్ని గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రమవుతోందని ఇప్పటికైనా అధికారులు అంచనా వేసి ముందు జాగ్రత్త చర్య చేపట్టి తాగునీరు అన్ని గ్రామాలకు అందేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కరువులో పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారం ఇవ్వాలని, ఉపాధి కూలీలకు పనుల్లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో పనులు కల్పించి పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలనిడిమాండ్ చేశారు.. ఈ సమావేశంలో ఆ పార్టీజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, , మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, పల్లేటి వెంకటయ్య, కే ముఖేష్ పాల్గొన్నారు.



వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారించాలి

- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే

నవ తెలంగాణ- దేవరకొండ

మండలంలో వేసవిలో తాగునీటి ఎద్దడి నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులకు సూచించారు. బుధవారం ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాభావ పరిస్థితులు ఉన్నందున గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనవసరంగా విద్యుత్తు కోతలు విధించి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దన్నారు. గ్రామాలలో సర్పంచులు పదవులు ముగిసినందున ,ఆ గ్రామస్థాయి అధికారులే ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరంగా వారికి అందుబాటులో ఉండాలన్నారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో సుదర్శన్ రెడ్డి, డి ఎల్ పి ఓ మోహన్ రావు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతు నేస్తం సక్రమంగా నిర్వహించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతునేస్తం సక్రమంగా నిర్వహిస్తే ప్రయోజనం ఉంటుందని రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఒకరిద్దరు రైతులు పేర్కొన్నారు. రైతునేస్తంను రాష్ట్రంలోని 110కేంద్రాలలో ఒకటైన మిర్యాలగూడ రైతువేదికలో రైతునేస్తం బుధవారం ప్రారంభించారు. రైతునేస్తం, రైతుబంధు అని పేర్లు పెడ్తున్నారని పేరుకు తగ్గట్టు రైతుకు ఆదరణ లేదని రైతులు అన్నారు. రైతునేస్తం వల్ల రైతులు శాస్త్రవేట్టలతోనూతన సాంకేతిక పరిజ్ఞానం పొందే అవకాశాలున్నాయని అధికారులు పేర్కొన్నారు. శాస్త్రవేత్తలతో చర్చించే అవకాశం నేస్తం వల్ల కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమంలో మిర్యాలగూడ రైతు వేదికలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఆర్డీఓ బి.చెన్నయ్య వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి. నాగమణి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎం.నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీధర్, సహాయ కార్యదర్శి మధుబాబు, పిఎ సిఎస్ చైర్మన్లు, రైతులు, మిర్యాలగూడ, దామరచర్ల వేములపల్లి, మాడ్గులపల్లి అడవిదేవులపల్లి మండల వ్యవసాయాధికారులు గుర్రం సరిత, కల్యాణచక్రవర్తి, ఋషియేంద్రమణి, అర్చన, సైదానాయక్ పాల్గొన్నారు.



ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ధరణి దరఖాస్తులను ఎపడికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన సూచించారు.బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆన్లైన్ ద్వారా రైతు నేస్తం వీడియో కాన్ఫెరెన్స్ విధానాన్ని ప్రారంభించగా, తిప్పర్తి రైతు వేదికలో ఈ కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం వచ్చిన జిల్లా కలెక్టర్ ముందుగా తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ధరణి వెబ్ సైట్లో ని దరఖాస్తులు, ఫైళ్ల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ధరణిలో ఉన్న వివిధ రకాల మాడ్యూల్స్ పై వచ్చిన దరఖాస్తులపై ఆరా తీశారు. భూముల సర్వే, కోర్ట్ కేసులు తదితర అంశాలను తహసీల్దార్ స్వప్న ద్వారా అడిగి తెలుసుకున్నారు. మండల తహసిల్దార్ తో పాటు, డిప్యూటీ తహసీల్దార్,సర్వేయర్ లకు పలు సూచనలు చేశారు. అనంతరం కార్యాలయ ఆవరణలో సైదు బాయి గూడెం కి చెందిన దివ్యాంగురాలు జక్కా లక్ష్మి తనకు రేషన్ కార్డు కావాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ఇవ్వగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. రేషన్ కార్డుతో పాటు ఉపాధి చేసుకునేందుకు ముందుకు వస్తే అవకాశం కల్పిస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలోరెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ రవి, తిప్పర్తి తహసిల్దార్ స్వప్న, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల సవరణలు జాగ్రత్తగా చేయాలి

ప్రజా పాలన సేవా కేంద్రాలలో లబ్ధిదారుల దరఖాస్తులలో సవరణలను జాగ్రత్తగా చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన సూచించారు. బుధవారం ఆమె తిప్పర్తి మండల కేంద్రంలో ని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహజ్యోతి పథకం కింద జీరో విద్యుత్తు బిల్లు, ఎల్పిజి కనెక్షన్ కింద 500 రూపాయలకు సిలిండర్ పొందేందుకు సేవా కేంద్రానికి వచ్చిన లబ్ధిదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. ముందుగా జొన్న గడ్డల గూడెం గ్రామానికి చెందిన ఎం. కోటయ్యతో మాట్లాడుతూ దేనికోసం ఎంపీడీవో కార్యాలయం వచ్చారని అడిగారు. గృహ జ్యోతి కింద జీరో బిల్లు కోసం, అలాగే 500 రూపాయల ఎల్పీజీ కనెక్షన్ కోసం వచ్చానని కోటయ్య కలెక్టర్ కు తెలుపగా,సేవా కేంద్రంలో ఆ రెండింటికి సంబంధించిన సవరణలను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి జీరో విద్యుత్ బిల్లు రసీదును కోటయ్యకు అందజేశారు. సునీత, అండాలు అనే ఎల్పిజి సిలిండర్ లబ్ధిదారులతో సైతం కలెక్టర్ నేరుగా మాట్లాడారు. వారి వినియోగ దారు నెంబరు తీసుకొని 500 రూపాయలకే ఎల్పిజి సిలిండర్ పొందేందుకు ప్రజాపాలన దరఖాస్తులో వారి వినియోగదారు నెంబర్ల సవరణలు పరిశీలించారు.

మీసేవ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ -చిట్యాలటౌన్

మీసేవ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మీసేవ ఆపరేటర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బెల్లిసత్తయ్య బుధవారం హైదరాబాదులోని ఈ ఎస్ డి కార్యాలయంలో మీసేవ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కమిషనర్ రవికిరణ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అందుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధనాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ- మిర్యాలగూడ

ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎండిపోయిన వరి కంకులను చేత పట్టుకుని నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు లు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని కానీ అధికారంలో వచ్చాక ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు చేసేందుకు నిర్ణయం తీసుకుందని విమర్శించారు. ఎల్ఆర్ఎస్ పేరిట 20 కోట్ల రూపాయలు వసూలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆలోచనను వెంటనే రద్దు చేసుకోవాలన్నారు. సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలో నీళ్ల లేక వరి పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజులపాటు నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపి భూగర్భ జలాలు పెంపొందించాలన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి, అడవిదేవులపల్లి ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, జడ్పిటిసి కుర్ర సేవియా నాయక్, నల్గొండ జిల్లా జడ్పీ కోఆప్షన్ మెంబర్ మోసీన్ అలీ, అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య ,మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, మహిళ విభాగం అధ్యక్ష , కార్యదర్శులు పెండ్యాల పద్మ, కొదాటి రమా, రాఖీ పెరుమళ్ల తదితరులు పాల్గొన్నారు..

రాజగోపాల్ రెడ్డిని కలిసిన రవీందర్

నవతెలంగాణ- నకిరేకల్



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని హైదరాబాదులోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మహిళలకు చదువే సంపద

- ఎమ్మెల్యే వేముల వీరేశం


నవ తెలంగాణ -నకిరేకల్



మహిళలకు చదివే గొప్ప సంపదని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు బుధవారం స్థానిక శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా శ్రీల ప్రసూతి వైద్య నిపుణుల సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు శక్తివంతంగా ఎదగాలంటే కమిట్మెంట్ అవసరం అన్నారు, మహిళలను అన్ని రంగాలలో ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు, ఆ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నల్గోస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాపోలు మంజుల మాట్లాడుతూ ప్రతి మహిళ అన్ని రంగాలలో చైతన్యం కావాలని ఆకాంక్షించారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని రోజురోజుకు వ్యాపిస్తున్న ప్రాణాంతక వ్యాధులు క్యాన్సర్ లాంటివి సోకకుండా మహిళలు, పురుషులు, బాలబాలికలకు వ్యాక్సినేషన్ అందుబాటులోకి వచ్చిందన్నారు. ఆ వ్యాక్సినేషన్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు.శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్ చైర్మన్, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ రాపోలు రఘునందన్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు స్వశక్తితో ఆత్మగౌరవంతో ఉన్నత స్థితిలో చేరుకొని స్త్రీ శక్తి ఏంటిదో ప్రపంచానికి తెలియచేయాలన్నారు. క్యాన్సర్ వ్యాధులు సోకకుండా విపియం వ్యాక్సినేషన్ వేశారు.షుగర్, రక్తహీనత, క్యాల్షియం పరీక్షలు నిర్వహించారు కార్యక్రమంలో మహిళలు, సిరమ్ ఇన్సిట్యూట్ సభ్యులు పాల్గొన్నారు.

ముగ్గురు అంతరాష్ట్ర బైకు దొంగల అరెస్టు

నవ తెలంగాణ- కొండమల్లేపల్లి



ముగ్గురు అంతరాష్ట్ర బైకు దొంగలను అరెస్టు చేసి రిమాండ్ పంపుతున్నట్లు సీఐ ధనుంజయ్, ఎస్సై రామ్మూర్తి తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్లో విలేకర్లకు వివరాలను వెల్లడించారు. ఫిబ్రవరి 28న కొండమల్లేపల్లి మండలం కేష్య తండా గ్రామానికి చెందిన రామావత్ లచ్చు యొక్క ఫ్యాషన్ ప్రో బైకును తన ఇంటి ముందు పార్క్ చేసి ఉండగా అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు బైకును దొంగలించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో రామావత్ లచ్చు ఫిర్యాదు చేశాడు. అదే రాత్రి గుడిపల్లి మండలం నీలం నగర్ స్టేజి వద్ద మరో బైకును దొంగలించడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎస్సై రామ్మూర్తి పోలీస్ సిబ్బందితో వాహనాలను తనిఖీలు చేపట్టారు. రెండు ద్విచక్ర బైకుల పైన ముగ్గురు వ్యక్తులు అనుమానితులుగా ఉండడంతో వీరిని అదుపలో తీసుకొని స్టేషనుకు తరలించి విచారించారు. ఈ బైకు చోరీ తామే చోరీ చేశామని చెప్పడంతో వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ పంపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిందితులను పట్టుకున్న ఎస్సై రామ్మూర్తిని, గుడిపల్లి ఎస్సై నరసింహను ఐడి పార్టీ సిబ్బంది హేమ నాయక్, భాస్కర్, రైటర్ వెంకటేష్ ,శేఖర్ రెడ్డి లను సిఐ ధనుంజయ్ అభినందించారు.

మహిళలను గౌరవించాలి



హుజూర్‌నగర్ టౌన్:ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ అన్నారు. బుధవారం స్థానిక భవన నిర్మాణ సంఘం కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ శ్రామిక మహిళలు ఉప్పతల వీరమ్మ, నకిరేకంటి సుగుణ, వేముల మల్లేశ్వరి, కొరివి సుజాత, ఎస్.వెంకటనారాయణమ్మ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శీలం వేణు, పిల్లలమర్రి వెంకన్న, ఉపాధ్యక్షులు పల్లపు రామకృష్ణ ,స్లాబ్ మిల్లర్స్ వర్కర్స్ కన్వీనర్ ఉప్పతల రామకృష్ణ, అయితే గాని నాగేశ్వరరావు, సురేష్, అంజనేయులు, రేణుక, సైదమ్మ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొమ్ము జోహార్

నవతెలంగాణ- తుంగతుర్తి



తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన యువజన నాయకుడు కొమ్ము జోహార్ నియమితులైనట్లు ఆ పార్టీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు శివసేనా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా జోహార్ మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుల సహకారంతో యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి దక్కిందని అన్నారు.తనపై పెట్టిన ఈ బాధ్యత పట్ల నియోజకవర్గ స్థాయిలో పదవికి వన్నె తెచ్చే విధంగా రాబోయే రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ తరఫున ప్రజల పక్షాన నిలుస్తానని తెలిపారు. యూత్ కాంగ్రెస్ ని అంతా ఒక తాటిపై తెచ్చి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

సమస్యలకు నిలయంగా తుంగతుర్తి మైనార్టీ గురుకులం

- అద్దె భవనంలో విద్యార్థుల అవస్థలు
- విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా లేని భవనం సదుపాయాలు
- తాగునీటకి తిప్పలు, చాలీచాలని మరుగుదొడ్లు, ఇరుకు గదుల్లో చదువు
- మెనూ ప్రకారం అందని భోజనం



నవతెలంగాణ -తుంగతుర్తి

నియోజకవర్గ కేంద్రంలో మైనార్టీ గురుకుల పాఠశాల,కళాశాల ఏర్పాటై ఆరేండ్లు పూర్తి కావస్తున్నా నేటికీ అధికారులు సొంత భవనం ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు అరకొర వసతులతో అద్దె భవనంలో గాలి వెలుతురు సరిగా లేని అద్దె భవనంలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. అద్దె భవనానికి ప్రత్యామ్నాయంగా మరొక భవనం లేక తప్పని పరిస్థితుల్లో విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రారంభంలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉండగా నేడు ఇంటర్ వరకు కొనసాగుతుంది.పాఠశాలలో ప్రతి తరగతికి 80 మంది చొప్పున 10వ తరగతి వరకు 480 మంది విద్యార్థులకు అవకాశం ఉంటుంది, అదేవిధంగా ఇంటర్ 160 మందికి అవకాశం ఉంటుంది, మొత్తం కలిపి 640 మంది విద్యార్థులకు భవనంలో వసతి కల్పించాల్సింది. కానీ ప్రతి సంవత్సరం మైనార్టీ గురుకులంలో చేరిన విద్యార్థులు 100 మందికి పైగా గురుకులంలోని సమస్యలను చూసి వెళ్తున్నారు. నేడు 640 మంది విద్యార్థులు ఉండాల్సిన గురుకులంలో 346 మంది విద్యార్థులే ఉండడం అక్కడ ఉన్న సమస్యలను అర్థం చేసుకోవచ్చు.అద్దె భవనంలో సరైన వసతులు లేక తమ పిల్లలను ఇక్కడ చదివించలేకపోతున్నామని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యార్థుల సంఖ్యకనుగుణంగా మూత్రశాలలు ఉన్నప్పటికీ సరైన నీటి సదుపాయం లేకపోవడం చేత దుర్వాసన వస్తూ విద్యార్థులు అవస్థలు పడుతున్నటుతల్లిదండ్రులు వాపోతున్నారు.విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా డార్మెటరీ లేదని,ప్రభుత్వం అద్దె భవనాలకు నెలకు లక్షకు పైగా చెల్లిస్తున్నప్పటికీ సరైన వసతులు లేవని ఆరోపిస్తున్నారు.శాశ్వత భవనాలు నిర్మిస్తే ఇబ్బందులు ఉండేవి కావని పలువురు పేర్కొంటున్నారు.గత కొన్ని రోజులుగా విద్యార్థులకు సరిపోను అన్నం కూడా పెట్టడం లేదని పలువురు విద్యార్థులు ఆరోపిస్తున్నారు.ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు తెలిపినప్పటికీ వారు కూడా నామమాత్రంగా వచ్చి వెళ్లడం జరిగింది.అన్నం పెట్టుకున్న తర్వాత మొదటిసారి మాత్రమే కూర పెట్టడం జరుగుతుందని అది కూడా కొంచమే రెండోసారి వెళ్తే చారే గతని పలువురు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. మిగతా సమస్యలు ఎలా ఉన్నా విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టి నీటి సదుపాయం కల్పించాలని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

భోజనం సరిగా పెట్టడంలేదు

మైనార్టీ గురుకుల పాఠశాల పేరెంట్ బంటు మధు



తుంగతుర్తి మైనార్టీ గురుకుల పాఠశాలలో మా బాబు చదువుతున్నాడు. గత కొంత కాలంగా పాఠశాలలో వాటర్ సరిగా రాక విద్యా ర్థులు ఇబ్బందులకు గురవుతున్నారని భోజనం కూడా సరిగా పెట్టడం లేదని అన్నారు.

మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వివరణ ఉమ



గురుకులంలో నీటి సమస్య ఉన్న విషయం వాస్తవమే. విద్యార్థులకు భోజనం విషయంలో, విద్య విషయంలో ఎలాంటి సమస్యలు లేవు.గురుకులంలోని విద్యార్థులను తన సొంత కుమారులు లాగా చూసుకుంటున్నాను. ఎక్కువ సమయం విద్యార్థులతోనే గడుపుతూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నాను.

'రైతు నేస్తం'పై విస్తృత అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



రైతు నేస్తం కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. బుధవారం రాష్ట్రంలోని 110 రైతు వేదికలలో రైతునేస్తం అనే కార్యక్రమాన్ని హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ విధానంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టువిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులకు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు అందించడం కోసం రైతు నేస్తం అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని రైతులకు సీజనల్ వారిగా ఎప్పుడు ఏ పంటలు వేయాలి, ఏ ఎరువులు వేయాలి, భూమి యొక్క సాంద్రత పంటలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవచ్చన్నారు. 26రకాల పంటలకు వానాకాలం, రబీ సీజన్లో ఏ పంటలు వేయాలనే అంశం తెలుసుకోవచ్చని తెలిపారు. పంటలపై బీమా సౌకర్యం కల్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని ఆయన అన్నారు. రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ యస్ వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లాలో రైతు నేస్తం కార్యక్రమంపై విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నయ పంటలు సాగు చేపట్టి లాభాలను ఆర్జించేందుకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. రైతుల వ్యవసాయ అవసరాలు, ఎరువులు, విత్తనాల గురించి సవివరంగా రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతు వేదికలలో ప్రతి మంగళవారం, శుక్రవారం వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి నేరుగా శాస్త్రవేత్తలు రైతులతో ముఖాముఖి నిర్వహించి రైతులకు సలహాలు, సూచనలు అందిస్తారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. వ్యవసాయ రంగంలో నూతన వరవడిని తీసుకొచ్చేందుకు రైతు నేస్తం కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మామిడి అనిత అంజయ్య, తహసిల్దార్ మహేందర్ రెడ్డి, డిప్యూటీ సీఈవో శిరీష, ఎంపీఓ దొడ్డి నరేష్ ప్రత్యేక అధికారి రాములు, ఏడిఏ వేణుగోపాల్, పశుసంవర్ధక అధికారి జానయ్య, ఎస్ఐ రవీందర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధరణి సమస్యలను పరిష్కరించడంపై పర్యవేక్షణ..

ధరణి సమస్యలను పరిష్కరించడంపై కొనసాగుతున్న చర్యలను కలెక్టర్ ఎస్.వెంకట్రావు బుధవారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ధరణి సమస్యలపై మాట్లాడుతూ ధరణిలో అనేక మాడ్యూల్స్ కలెక్టర్ల వద్ద ఉండటం వల్ల పని ఒత్తిడి వల్ల కాస్త ఇబ్బందులు కలిగాయని, ఇప్పుడు ఆర్డీవో, తహసీల్దార్లకు కొన్ని మాడ్యూల్స్ ఇవ్వడం వలన చాలా వెసులుబాటు జరిగిందని తెలిపారు. ఇప్పుడు డిలీట్ ఆప్షన్ కూడా అందుబాటులోకి రావడం వలన సమస్యలు పరిష్కారం వేగవంతం అవుతుందని అన్నారు. భూ సమస్య పరిష్కారం కోసం వచ్చిన రౌతు అనిత అనే మహిళ యొక్క భూసమస్యను అక్కడికక్కడే కలెక్టర్ పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి, డిపిఆర్ఓ రమేష్, డిటి ధరావతు లాలు, సీనియర్ అసిస్టెంట్ చెన్న కృష్ణారెడ్డి, ఆర్ఐలు దైద స్వప్న, సుందరి మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

ధరణిలో పెండింగ్ భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి

నవతెలంగాణ - మద్దిరాల

మండలంలో ధరణిలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోనీ తహశీల్దారు కార్యాలయం ముందు పార్టీ కార్యకర్తలతో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ్ల తరబడి సాగులో ఉన్న కొంతమంది రైతులకు భూమి పట్టా లేకపోవడంతో ధరణి ద్వారా ఆన్లైన్ అప్లై చేసి పట్టాల కోసం ఎదురుచూస్తున్న నేటికీ సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. నూతనంగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామాలలోని పెండింగ్ భూ సమస్యలను త్వరగా పరిష్కారం చేయాలన్నారు.ధరణి లో సర్వే నెంబరు మిస్సింగ్,హెల్డ్ లో పెట్టడంతో ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందే సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. జన్నారెడ్డి భూముల్లో సాగు చేసుకుంటున్న వారందరికి పట్టాలు మంజూర్ చేయాలన్నారు.సాదాబైనామలో ఆన్లైన్ దరఖాస్తులను పరిశీలన చేయాలని అన్నారు. మండల వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు కందాల శంకర్ రెడ్డి,పులుసు సత్యం,సిపిఎం మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్ సిపిఎం మండల కమిటీ సభ్యులు పోలోజు సైదులు,దికొండ రంగయ్య, చిదిరాళ నారాయణ,దేవేందర్ రెడ్డి,కన్నెవీరయ్య,దీకొండ వెంకన్న,దీకొండ సోమయ్య, ఆశాలు,అనుముల హల్యా, బొబ్బిలి మీనయ్య,కొంపెల్లి నాగయ్య,వెంపటి మల్లయ్య, ఎల్లయ్య,ఎల్ వీరయ్య, గంగుల రామస్వామి,ఉబ్బని వీరయ్య ,తదితరులు పాల్గొన్నారు.



జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్ సుందర్

నవతెలంగాణ కోదాడరూరల్

మార్చి 16న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్యామ్‌సుందర్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని కోర్టుహాల్లో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గాలి శ్రీనివాస్ నాయుడు అధ్యక్షతన న్యాయవాదులు, పోలీసు అధికారులతో జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి పలు సూచనలు చేశారు. సివిల్ కేసులతో పాటు రాజీపడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్, బ్యాంక్ సాంబదిత కేసులు ఎక్కువగా పరిష్కారమయ్యేలా కృషి చేయాలన్నారు. రాజీ మార్గమే రాజమార్గమని, రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించకుంటే కక్షిదారులకు సత్వర న్యాయం, సమయం డబ్బు ఆదా కావడంతోపాటు ఇరు పార్టీలు విజయం సాధించినట్లే అని అన్నారు. పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి పోలీసు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాస్ నాయుడు, ప్రధాన కార్యదర్శి శరత్ బాబు, మంద వెంకటేశ్వర్లు,నాళం రాజన్న,ఉయ్యాల నరసయ్య,కోదండ పాణి, చిలుకూరు, కోదాడ, మునగాల, నడిగూడెం, అనంతగిరి మండలాల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

20న మున్సిపల్ ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్ పై అవిశ్వాసం

నవ తెలంగాణ - తిరుమలగిరి



ఈనెల 20న మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్‌లపై అవిశ్వాసం ఆర్డీవో సమక్షంలో నిర్వహించనున్నట్లు కౌన్సిలర్లకు మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి నోటీసులు బుధవారం జారీ చేశారు. ఉదయం 11 గంటలకు ముందుగా మున్సిపల్ ఛైర్మన్ పై మధ్యాహ్నం రెండు గంటలకు వైస్ ఛైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి నిర్ణయం తీసుకున్నారు. అవిశ్వాసం కోసం తగిన ఏర్పాటు చేయాలని కమిషనర్ రామదుర్గా రెడ్డికి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. 2020 జనవరి నెలలో మున్సిపల్ ఎన్నికలు తొలిసారిగా జరిగాయి 15 వార్డులకు జరిగిన ఎన్నికలలో 11 వార్డులు టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు నలుగురు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గెలుపొందారు. ఆ తర్వాత రాజకీయ పరిణామం లో జరిగిన కారణాల వలన రెండో వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ బీజేపీలో చేరారు.

బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరిక

ఇటీవల జరిగిన సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అవిశ్వాసానికి బిజెపి పార్టీకి చెందిన రెండో వార్డు కౌన్సిలర్ మద్దతు ఇస్తున్నట్లు తెలుస్తుంది. వీరితోపాటు ఎక్స్ అఫీషియో సభ్యుడైన స్థానిక శాసనసభ్యుడుతో కలుపుకొని అవిశ్వాసం పెట్టి వారి బలం 11 కు చేరింది దీంతో అవిశ్వాసానికి కావలసిన సంపూర్ణ మెజార్టీ ఉందని అవార్డు నెగ్గుతుందని కౌన్సిలర్లు చెబుతున్నారు.

ఇద్దరు బీఆర్ఎస్ కౌన్సిలర్ల మద్దతు

మెజార్టీ కలిగిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లలో చీలిక ఏర్పడింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు,కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన కౌన్సిలర్ల మద్దతుతో అవిశ్వాసానికి తెరలేపారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్సీ రిజర్వుడ్ కావడం వల్ల ముగ్గురు కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీకి చెందినవారు కావడంతో చైర్పర్సన్ పై వ్యతిరేకంతో అవిశ్వాసం పెడుతున్నట్లు కౌన్సిలర్లు చెబుతున్నారు. ఏదిఏమైనాప్పటికీ బీఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు చీలికతో అవిశ్వాసం నెగ్గటానికి విశ్వాసం ఏర్పడింది.



గంజాయి సేవిస్తున్న వ్యక్తులకు కౌన్సెలింగ్

నవతెలంగాణ హుజూర్ నగర్

పట్టణంలో గంజాయి సేవిస్తున్న పట్టుబడిన వ్యక్తులకు సీఐ చరమందరాజు పోలీస్ స్టేషన్లో కౌన్సెలింగ్ ఇచ్చారు. గంజాయి సేవించడం వల్ల కలిగే అనర్థాలను వచ్చే జబ్బులను ఆయన వివరించారు. గంజాయి రవాణా చేసిన అమ్మిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిస అయినట్లయితే వారి బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. అదేవిధంగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ ఎస్సై ముత్తయ్య మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలో దినదినాభివృద్ధి: మున్సిపల్ ఛైర్మెన్

నవతెలంగాణ-హుజూర్ నగర్



పట్టణం దినదినాభివృద్ధి చెందుతుందని మున్సిపల్ ఛైర్మెన్ గెల్లి అర్చన రవి అన్నారు. బుధవారం పట్టణంలోని సాయిబాబా రోడ్డులో మల్లేపల్లి అంజి నూతనంగా ఏర్పాటుచేసిన మొబైల్ షాప్‌ను మున్సిపల్ ఛైర్మెన్ గెల్లి అర్చన రవి, వైస్ ఛైర్మెన్ కోతి సంపత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు స్వచ్ఛందంగా దుకాణాలను ఏర్పాటు చేసుకొని తమ ఆర్థిక వ్యాపార అభివృద్ధికి కృషి చేసుకోవాలని సూచించారు ప్రభుత్వ పరంగా అందే అభివృద్ధి కార్యక్రమాలు వచ్చేలా తాము చూస్తామన్నారు .అనంతరం షాప్ యజమానులు ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్‌ను సన్మానించారు.

జేజే నగర్‌లో తీవ్రమైన మంచినీటి కొరత

నవతెలంగాణ-చిలుకూరు



మండల కేంద్రంలోని జేజే నగర్ కాలనీలో గతవారం రోజులుగా తీవ్రమైన మంచినీటి కొరత ఏర్పడింది. దీంతో ఆ కాలనీ ప్రజలు స్థానిక ఎంపీటీసీ వడ్డేపల్లి కళ్యాణి కోటేసుకు బుధవారం తెలియజేయడంతో ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలోని జేజే నగర్ కాలనీలో గత రెండు వందల సంవత్సరాల నాటి బెడంబావి నేటి వర్ష బావ పరిస్థితుల వలన తరతరాలుగా వస్తున్న బావి ఎండిపోవడంతో తీవ్రమైన మంచినీటి ఎద్దడి నెలకొన్నందున బావి పూడిక పనులు చేపట్టడం జరిగిందన్నారు వీలైనంత త్వరగా భావి పనులు పూర్తి చేసి జేజే నగర్ కాలనీకి మంచినీటి కొరత లేకుండా చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్లు సిద్దెల రాములు గజ్జి అనసూర్య ముత్యాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నేడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని భక్తాలపురం గ్రామంలో బుధవారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వేసవి రైతులకు గడ్డు పరిస్థితిని ఎదుర్కుంటున్నారని, సాగర్ నీటిపై ఆధారపడి యాసంగిలో వేసిన పొలాలు చేతికి వస్తుందని అనుకొనే లోపు నీళ్లు లేక పొలాలు నేర్రలు బాసి పంట నేలపాలు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి పంట పెట్టుబడి రూ. 30 వేలు అప్పులు చేసి పెడితే చివరికి అప్పులు మిగులుతున్నయన్నారు. ఫిబ్రవరి నుండే ఎండలు ముదిరి నీటి వనరులు తగ్గి నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని మండల వ్యాప్తంగా ఇప్పటికే అనేక గ్రామాల్లో నీటి సమస్య ఏర్పడిందని అన్నారు. ఈ సమావేశం లో పార్టీ గ్రామశాఖ కార్యదర్శి నెమ్మాది పీరయ్య, మండల కమిటి సభ్యులు నెమ్మాది ఆదీవయ్య పాల్గొన్నారు.

రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలి

నవతెలుగాణ-మఠంపల్లి



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారని అధికారంలోకి వచ్చి మూడునెలలు గడుస్తున్నాయని వెంటనే రుణమాఫీ అమలుచేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్,మండల కార్యదర్శిమలోత్ బాలూనాయక్ లు డిమాండ్ చేశారు.బుధవారం పార్టీ మండల కమిటీ సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రుణమాఫీ కాకపోవటంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుబంధు డబ్బులు కేవలం మూడు ఎకరాలకు మాత్రమే ఇచ్చారని మిగిలిన రైతులకు రైతుబంధు విడుదల చేయాలన్నారు. ఈసమావేశంలో మండల కమిటీ నాయకులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి, సయ్యద్ రన్ మియా, కే వెంకట్ రెడ్డి, పాడిచెట్టి రాము, పాదిలి రవి, చల్ల లింగయ్య, బి శంబయ, అప్పయ్య పాల్గొన్నారు.

వేసవి తాపానికి జ్యూస్ ఎంతగానో ఆరోగ్యకరం

- డీఎస్పీ రవి

నవతెలంగాణ-సూర్యాపేట



వేసవి తాపానికి జ్యూస్ ఎంత గానో ఆరోగ్యకరమని డీఎస్పీరవి కుమార్ అన్నారు. బుధవారం స్థానిక విద్యానగర్ లోని మహా వీర్ ఫుడ్ కోర్టు వద్ద ఏర్పాటు చేసిన ఎస్.ఎన్.జ్యూస్ పాయింట్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో ప్రతి ఒక్కరూ హానికరమైన కూల్ డ్రింక్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. అందుకే ప్రజలకు జ్యూస్ పాయింట్ లు ఎంత గానో ఉపయోగ పడతాయని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఫాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గం ప్రభాకర్, కరుణశ్రీ, నియోజకవర్గ ఫాస్టర్ ఫెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొజ్జ ప్రశాంత్ లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో షాప్ యజమాని బండారు సుధాకర్, నాయోమిల, ఏ.జి.పి గుడిపుడి వెంకటేశ్వర రావు,నాయకులు గ%శీ%డురి కృపాకర్,పెద్ది రెడ్డి రాజా, గుగులోత్ బాలాజీ నాయక్, డేవిడ్,కోటయ్య, సుధాకర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



- ఎస్సై మహేంద్రానాథ్

నవతెలంగాణ -అర్వపల్లి

మండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం మూసి వాగు పరివాహ ప్రాంతాల నుండి రెవిన్యూ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మహేంద్రనాథ్ హెచ్చరించారు. బుధవారంమండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూసి వాగు ప్రాంతాల్లో అక్రమ రవాణా జరగకుండా ఉదయం రాత్రి వేళలో పోలీస్ పికెటింగ్ నిర్వహిస్తున్నామన్నారు. గతంలో అక్రమ రవాణా నిర్వహించిన వారిపై కేసు నమోదు చేశామని , అనుమతులు లేకుండా రవాణా నిర్వహిస్తే రవాణా చేసిన డాక్టర్ యాజమాన్యాలపై డ్రైవర్ల పై కేసులు నమోదు చేసి సీజ్ చేస్తామని హెచ్చరించారు. తప్పకుండా రెవిన్యూ అనుమతులు తీసుకొని రవాణా నిర్వహించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు, ఇసుక అక్రమ రవాణా, రేషన్ బియ్యం అక్రమ రవాణా , నాటు సారా తయారీ వంటి సమాచారాలను వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు.

విద్యార్థులు లక్ష్యసాధన కోసం కృషి చేయాలి

నవతెలంగాణ- నూతనకల్



విద్యార్థులు తాము ఎంచుకున్న వైద్య విద్య రంగంలో లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలని విశ్రాంతి మండల విద్యా అధికారి బందు కృష్ణయ్య విద్యార్థులకు సూచించారు బుధవారం మండల కేంద్రంలోని సమీరా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పవన్ ఎంపిహెచ్ఎ (ఎం) ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ సూర్యాపేట, సమతా పారామెడికల్ కాలేజీ తనకల్ విద్యార్థులకు ఉమ్మడిగా సొసైటీ ఛైర్మన్ డాక్టర్ ఎస్ కె నాగుల్ మీరా అధ్యక్షతన నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమం లో వఆయన మాట్లాడుతూ సమాజంలో ఎంతో గౌరవప్రదమైన వైద్య విద్యను విద్యార్థులు శ్రద్ధాసక్తులతో నేర్చుకొని తద్వారా ప్రజలకు సేవ చేయాలని సూచించార. అనంతరం. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కాలేజీ కరస్పాండెంట్ షేక్ సజ్జుమీరా లయన్స్ క్లబ్ కార్యదర్శి ఏలేటి నారాయణ రెడ్డి, గ్రామీణ వైద్యులు పొదిల వెంకటయ్య, జటంగి కృష్ణ, బత్తుల విజయ్ కుమార్, కాలేజీ సిబ్బంది,మాతా హాస్పిటల్ సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపూర్ శ్రీ మల్లికార్జున స్వామివారి కల్యాణ మహోత్సవం



నవతెలంగాణ -ఆత్మకూరు ఎస్

మండలంలోని ఏపూర్ గ్రామంలో మహ శివరాత్రి సందర్భంగా చాలా చరిత్ర కలిగిన శ్రీ మల్లికార్జున స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఏపూరు మల్లికార్జున స్వామి ఆలయ ప్రధాన పూజారి ఎల్లుట్ల శివశంకర్ స్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఈ నెల 7 నుండి 12 వరకు జరగనున్నదని పేర్కొన్నారు. 7న ధ్వజారోహణ గరుడ ముద్దా ,8న రాత్రి 9. గంటలకు ఎదుర్కోలు, రాత్రి 12 గంటలకు శ్రీ శివగంగ పార్వతి పరమేశ్వరుల భ్రమరాంబ మల్లికార్జున స్వామివారికి కల్యాణ మహోత్సవం, 9న మహా రుద్రాభిషేకం రుద్ర హెూమం నాగ వల్లి మంత్రపుష్పం 10న సుప్రభాత సేవ రుద్రాభిషేకము నిత్య పారాయణం నాగవల్లి చంద్ర పట్టణం బోనాలు, 11న సుప్రభాత సేవ రుద్రాభిషేకం నాగబలి మహా నివేదన బండ్లు తిరుగుట మూగబలి ద్వాజరోహణ 12న నాగవెల్లి వసంతోత్సవం రాత్రి 12గంటలకు సేవల పుష్ప యాగం జరుగుతాయని పేర్కొన్నారు.

మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు

కోదాడరూరల్:కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గ భక్తుల కోసం మహా శివరాత్రి సందర్భంగా మేళ్లచెరువు శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవస్థానానికి కోదాడడిపో ప్రత్యేక బస్సులను ఏర్పాట్లు చేయనున్నట్లు డిపో మేనేజర్ డి శ్రీహర్ష ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. కోదాడ నుండి మేళ్లచెరువుకు 25 బస్సులు, హుజూర్ నగర్ నుండి మేళ్ల చెరువుకు 8 బస్సులు తిరుగుతాయని తెలిపారు. మహిళా ప్రయాణికులు ఆధార్ కార్డు చూపించి జీరో టికెట్ తీసుకొని ప్రయాణించవచ్చని, వివరాలకు 9959226302, 7382833498 కు సంప్రదించగలరు అని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | మార్చి 07, 2024 | www.navatelangana.com

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిల్లు పంపిణీ

నవ తెలంగాణ-భువనగిరి రూరల్



భువనగిరి మండలంలోని వీరవల్లి గ్రామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదుగురు విద్యార్థినిలకు రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో రోటరీక్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్, వెల్జాన్ వారి సహకారంతో సైకిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం పాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ వీరవల్లి నందు విద్యనభ్యసిస్తున్న ఐదుగురు బాలికల రవాణా సౌకర్యార్థం రూ.30 వేల విలువ గల ఐదు సైకిల్లను డా.ఎంపల్ల బుచ్చిరెడ్డి చైర్మెన్, మెంబర్షిప్ డెవలప్మెంట్ జోన్ 2, పకీర్ కొండల్ రెడ్డి అధ్యక్షుల చేతుల మీదుగా అందజేసినట్లు, భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు కొనసాగించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి హనీఫ్ మెమన్ క్లబ్ కార్యదర్శి, మాజీ అధ్యక్షులు జిల్లాల కొండల్ రెడ్డి, కోశాధికారి గుమ్ముల మల్లేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సతీష్, ఉపాధ్యాయ బృందం, బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మార్చి 11 నుంచి కుష్టు వ్యాధిగ్రస్తుల సర్వే

నవతెలంగాణ-భువనగిరి

కుష్టు వ్యాధిగ్రస్తుల ఉద్యమం 2024 పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇంటింటికి సర్వే మార్చి 11 నుండి 24వ తేదీ వరకు నిర్వహించనున్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు మరియు సూపర్వైజర్స్ అందరికీ జిల్లా యందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కుష్టి వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం 2024 ముఖ్యంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయడం జరుగుతుంది. ప్రతి ఆశా కార్యకర్త రోజు 20 సర్వే చేసి అందులోని అనుమానితులను ప్రాథమికంగా ఆరోగ్య కేంద్రంలోకి వైద్యాధికారికి చూపించడం, కేస్ కన్ఫర్మ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనిటేషన్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ గారు, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ కాటం రాజు, డాక్టర్ మైఖేల్ సుకుమార్, మరియు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు డిపిఎమ్ఓస్ పి ధరణి కుమార్, జ్యోతి, సతీష్ కుమార్, బసవరాజ్, మరియు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్లు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య

నవతెలంగాణ-భువనగిరి

రానున్న ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. బుధవారం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ విలువలు హరించబడి, రాష్ట్రాల హక్కులు వెనుకకు పోయాయన్నారు. రాష్ట్ర గవర్నర్‌ను ఎన్నికల ఏజెంట్లుగా వాడుకొని కేంద్ర ప్రభుత్వం అధికారం చెలాయిస్తుందని వారు అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితుల మీద, మైనార్టీ ప్రజల మీద ఎక్కువశాతం దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనతో తెలంగాణ రాష్ట్రానికి జరిగే ప్రయోజనం ఏమీ లేదని అన్నారు. ప్రధానమంత్రి మాట్లాడుతూ ఎన్నికల సభ కాదు అంటూనే 400 సీట్లు బీజేపీ గెలుస్తుందని అనడం ఏమిటని వారు ప్రశ్నించారు. ప్రధానమంత్రి రెండు రోజుల పర్యటనలో తెలంగాణ రాష్ట్రానికి రావలసిన విభజన హామీలు ఏ ఒక్కటీ మాట్లాడలేదని అన్నారు.



ఎలక్ట్రోల్ బాండ్స్ విషయంలో సుప్రీంకోర్టు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిందని మోడీని ముద్దాయిగా నిలబెట్టిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఎలక్ట్రోల్ బాండ్స్ ఏటీఎంగా మారిపోయాయన్నారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యత రాహిత్యంగా మాట్లాడడం సిగ్గుచేటని వారు ఎద్దేవ చేశారు. కేరళ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలను వెంటనే వెనుకకు తీసుకోవాలని దేశంలోనే ఆదర్శమైన పాలన కేరళ రాష్ట్రం అందిస్తుందని వారన్నారు. అదేవిధంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి ఓటమి ద్వారానే గుణపాఠం చెప్పాలన్నారు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ దేశంలో సెక్యులరిజాన్ని దెబ్బతీయాలని కుట్ర బిజెపి చేస్తుందని దీనిని ఎన్నికల ద్వారా బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని వారు పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి కేంద్ర బిజెపి ప్రభుత్వం నుండి రావలసిన నిధులు విడుదల చేయకుండా ఓట్లు ఎలా అడుగుతారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మంగ నరసింహులు, మాటూరు బాలరాజు, కల్లూరు మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి, దాసరి పాండు, మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ, బోల్లు యాదగిరి, ఎండి పాషా, జలెల్ల పెంటయ్య, బుర్గు కృష్టారెడ్డి, బబ్బూరి పోషెట్టి, బొడ్డుపల్లి వెంకటేశ్, గుంటోజు శ్రీనివాసచారి, గుండు వెంకటనర్సు, గంగదేవి సైదులు, బండారు నర్సింహ, మద్దెపురం రాజు, బొలగాని జయరాములు, అవ్వారు రామేశ్వరి, రాచకొండ రాములమ్మ, గడ్డం వెంకటేష్, ఎంఎ ఇక్బాల్, పాల్గొన్నారు.



రైతులకు నష్టపరిహారం అందించాలి

- రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ-రాజపేట

జిల్లాలో ఇటీవల వడగళ్ల వానలు ఎక్కువ ఉండడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి పంట నష్టపరిహారంను ఇన్సూరెన్స్ డబ్బులు తీసుకున్న బ్యాంకర్ల ద్వారా అందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన రాజాపేట రైతు వేదిక లో రైతు నేస్తం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని మాట్లాడారు. గతంలో వడగండ్ల వల్ల పదివేల ఎకరాల పంట నష్టం జరిగిందని మంత్రి చెప్పారు. వారందరికీ పరిహారమందేలా చూడాలన్నారు. కేవలం ఆలేరు, భువనగిరి నియోజకవర్గ ప్రాంతంలో వడగండ్ల వానలు అధికంగా ఉంటాయని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గుర్తు చేశారు. రాజాపేట రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడారు. గతంలో మాదిరిగా కాకుండా రైతు వేదికల లక్ష్యాలను నెరవేర్చే దిశగా అధికారులు పనిచేయాలన్నారు. జియాలజీ డిపార్ట్మెంట్ అధికారుల సలహాలు సూచనలతో ప్రజలకు తాగునీటి వసతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట సెక్టర్ పరిధిలోని రాజపేట, యాదగిరిగుట్ట, ఆలేరు, తుర్కపల్లి, మోటకొండూరు మండలాల వ్యవసాయ అధికారులు ఏఈవోలు పాల్గొన్నారు. ఏడిఏ పద్మావతి, పశువైద్యాధికారి చంద్రారెడ్డి, ఏవో మాధవి, యాదగిరిగుట్ట ఏవో రాజేష్, మోట కొండూరు సుజాత తుర్కపల్లి దుర్గేశ్వరి, రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, ఏఈఓ లు ప్రిణీత, వినీత, అంజయ్య, భవ్యత, తహసీల్దార్ దామోదర్, రైతులు నాయకులు ఠాగూర్ శైలేందర్ సింగ్, నమిల మహేందర్ గౌడ్, బుడిగే పెంటయ్య గౌడ్, సిల్వేరు బాలరాజుగౌడ్, నమిల కేదారి, ఐరేని నవీన్ కుమార్, చంద్రారెడ్డి, నాగిర్తి రాజిరెడ్డి తదితరులు ఉన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సత్కరించారు.

వచ్చేసారి బీర్ల ఐలయ్య మంత్రి కానున్నారు..



వచ్చేసారి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి దక్కనుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని మాట్లాడిన అనంతరం పలువురు మంత్రికి శాలువా పూలమాలతో సత్కరించిన సమయంలో మంత్రి కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు సన్మానం వద్దని ప్రభుత్వ విప్ గా కొనసాగుతున్న బీర్ల ఐలయ్య వచ్చేసారి మంత్రి కానున్నాడనికోమటిరెడ్డి వెంకట్రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సిల్వర్ బాలరాజు గౌడ్, నమిల కేదారి, రాజపేట అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, చంద్రారెడ్డి, గౌరభక్కులు, నాగిర్తి రాజిరెడ్డి పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో విద్యుత్ దీపాలు

నవతెలంగాణ-అడ్డగూడూరు



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు పట్టణానికి గతంలో భువనగిరి ఎంపీగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉన్న సమయంలో ఎంపీ నిధుల నుంచి విద్యుత్ దీపాలకోసం రూ.2 లక్షల 20 వేలను అడ్డగూడూరు గ్రామ పంచాయతీకి మంజూరు చేశారు. కాగా బుధవారం పట్టణంలోని ప్రధాన కూడలిలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, గూడెపు పాండు, మారిశెట్టి మల్లేష్, బాలెంల సాగర్, నాగులపల్లి రమేష్, బాలెంల సురేష్, కడారి రమేష్, చుక్క యాదగిరి, బండారి నవీన్, ఆసర్ల బీరుమల్లు, పూలపెల్లి కుశలావు రెడ్డి, ఆసర్ల మత్స్యగిరి, డప్పు యాదగిరి, పయ్యావుల సాయికుమార్, నాగులపల్లి బీరప్ప, బాలెంల మహేందర్, పరశురాములు, విష్ణు పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహజ్యోతి వర్తింపజేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

నవతెలంగాణ-గుండాల

అర్హులందరికీ గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వర్తింప చెయ్యాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మోత్కూరులో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న వారిలో కేవలం సగం మందికి మాత్రమే వర్తించేలా, జీరో బిల్లులు వచ్చాయని రానివారు విద్యుత్తు అధికారులను అడిగితే ఎంపీడీవో కార్యాలయంలో తెలుసుకోవాలని చెబుతున్నారని దీనివల్ల ఈ పథకంలో గందరగోళం నెలకొన్నదని ప్రజలు ఆందోళనకు గురౌతున్నారని ఆయన తెలిపారు. ప్రజాపాలనలో రశీదు పొందిన వారిని,మళ్ళీ ఆఫీసుల చుట్టూ తిప్పడం సరికాదని నేరుగా విద్యుత్తు శాఖ కార్యాలయంలోనే లబ్ధిదారులను గుర్తించి అర్హులైన ప్రజలదరికి వర్తింప చేసేలా చూడాలని కోరారు.

గృహప్రవేశానికి హాజరైన కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ-భువనగిరి



జాగృతి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సుజిత్ రావు నూతన గృహప్రవేశానికి బుధవారం భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరైనారు. ఈ సందర్భంగా అనూష-సుజిత్‌రావును ఆశీర్వాదించి అతిథ్యం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో నీ ఔట్సోర్సింగ్ సిబ్బందికి బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ షాపింగ్ మాల్ యజమాని కృష్ణ రామ్ చౌదరి చౌటుప్పల్, నార్కట్ పల్లి, చిట్యాల బస్టాండ్ లో పనిచేస్తున్న స్వీపర్లకు ఆయన సొంత నిధులతో దుస్తులు అందజేశారు. అనంతరం రామ్ చౌదరి మాట్లాడుతూ ప్రయాణికులకు అవసరాల మేరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఎండాకాలం వస్తున్నందున చలివేంద్రము ఏర్పాటు చేస్తానని ఆయన పేర్కొన్నారు. కంట్రోలర్ ఆనందరావు మాట్లాడుతూ నార్కట్ పల్లి డి ఎం ఆదేశాల మేరకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. కృష్ణ రామ్ చౌదరిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రం, శ్రీనివాస్, యాదయ్య సుగుణమ్మ లక్ష్మమ్మ పారిజాత, సంతోష పాల్గొన్నారు.


ఇంజ నరేష్‌కు మంత్రి పరామర్శ

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని కాల్వపల్లి గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు ఇంజ నరేష్‌పై జరిగిన దాడి వల్ల చేయి విరగగా బుధవారం రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరామర్శించారు. రాజాపేటలో రైతువేదిక భవనంలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని తిరిగి వెళుతున్న సమయంలో కాల్వపల్లి వద్ద ఇంజనరేష్ ఇంటి ముందు వాహనాల్ని ఆపిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలు పరామర్శించి జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎస్సై యాదవ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చందన స్కూల్లో బుధవారం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. అనంతరం పిల్లలతో కలిసి ఆయన కబడి ఆట ఆడారు. చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. కబడ్డీ, కోకో, క్రికెట్, క్యారం, చెస్, పరుగు పందెం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అవ్వా రు గోవర్ధన్, ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి, ఉపాధ్యాయులు స్వప్న, నర్మదా, పద్మ, రేణుక, గీత, అర్చన, జగదీశ్వరి, స్రవంతి, కవిత పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను పగడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ నుండి 21వ తేదీ వరకు నిర్వహించబడే బ్రహ్మోత్సవాలలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా 17, 18, 19వ తేదీలలో ఎక్కువ సంఖ్యలో నీటి సరఫరా మరింత మెరుగుపరచాలని, భక్తులు తాగునీటికి ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ, మున్సిపాలిటీల నుండి అదనపు సిబ్బందిని నియమించుకొని పారిశుద్ధ్య చర్యలు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. స్వామివారి కళ్యాణం జరిగే 18వ తేదీ రాత్రి 8:45 గంటలకు కళ్యాణం పూర్తయిన తర్వాత తిరిగి వెళ్లేందుకు అధిక సంఖ్యలో బస్సులను ఏర్పాటు చేసుకోవాలని, ఉప్పల్, చెంగిచెర్ల డిపోల సహకారంతో అదనపు బస్సులను ఏర్పాటు చేసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజరును ఆదేశించారు. గుట్టపైకి అనుమతించే ఆటోల సామర్థ్యాన్ని మించి భక్తులను ఆటోలలో ఎక్కించుకోకుండా ఆటోలు నడిపేవారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయవలసిందిగా రవాణా అధికారికి సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, అధికారులు, వివిపిలు భారీ ఎత్తున హాజరయ్యే అవకాశము ఉన్నందున భారీ భద్రత చర్యలు, పార్కింగ్ ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని డిప్యూటీ పోలీస్ కమిషనర్‌ను కోరారు. డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలలో బందోబస్తు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, ప్రముఖుల సెక్యూరిటీ తదితర ఏర్పాట్లు పటిష్టంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ అమరేందర్, యాదాద్రి ఆలయ ఈవో రామకృష్ణారావు, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, వాటర్ గ్రిడ్ ఇంజనీర్ అరుణ రాథోడ్, విద్యుత్, రోడ్లు భవనాలు, రవాణా, ట్రాఫిక్, పోలీసు అధికారులు, సూపరింటెండెంట్ కే.పార్థసింహారెడ్డి లు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ సబ్‌సెంటర్‌కు జెడ్పీటీసీ శంకుస్థాపన



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండల పరిధిలోని కుంట్లగూడెం గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నిర్మించనున్న పీహెచ్‌సీ (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) భవన నిర్మాణ పనులకు చౌటుప్పల్ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉప్పు భద్రయ్య, నేలపట్ల ఎంపీటీసీ సభ్యురాలు తడక పారిజాతమోహన్ లతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.40 లక్షల నిధులతో గ్రామంలోని వీధులలో సీసీ రోడ్ల పనులు ప్రారంభించ డానికి శంకుస్థాపనలు చేశారు. మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయని చిలుకూరి ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ప్రస్తుత సింగిల్విండో చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్ పంచాయతీరాజ్ ఏఈ సందీప్ రెడ్డి కుంట్లగూడెం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ పృథ్వి గ్రామపంచాయతీ సెక్రటరీ కిరణ్ సింగిల్ విండో మాజీ చైర్మన్ వెలగ రాజశేఖర్ రెడ్డి చౌటుప్పల్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసే నారెడ్డి చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ కుంట్లగూడెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మిర్యాల పారిజాతగోపాల్ సింగిల్ విండో మాజీ డైరెక్టర్ వెలగ శ్రీధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లకాటి రామచంద్రం,గుండు వెంకటేశం ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ చెర్మెన్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-బొమ్మలరామారం



భువనగిరి మున్సిపల్‌లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లును మర్యాద పూర్వకంగా బుధవారం కలసి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేశెట్టి చంద్ర శేకర్, బొమ్మలరామారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామిడి శ్రవణ్ రెడ్డి. అనంతరం శాలువాతో సన్మానించారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం


నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని కేకే తండ గ్రామంలో బుధవారం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొబైల్ మెడికేర్ యూనిట్ కార్యక్రమంలో 60 ఏళ్ళు పైబడ్డ పెద్దలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్ల జయశ్రీ వైద్య బృందం సేవలు అందించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం 54 మందికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, సభ్యులు, ఎస్పీ ఉపేందర్ రావు, ఎస్పీ స్పందన, రేణుక, సంజీవ రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-వలిగొండ రూరల్



రెడ్లరేపాక గ్రామానికి చెందిన జువ్వగాని రాములు గౌడ్‌కి ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగినది. చికిత్స కొరకు ప్రభుత్వం తరపున మంజూరైన ఎల్ఓసి ఒక లక్ష 50 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ఆ కుటుంబానికి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,వలిగొండ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తిని లింగయ్య గౌడ్, రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద శంకర్ గౌడ్, జువ్వగాని సుమన్ గౌడ్, ధనుంజయ గౌడ్ పాల్గొన్నారు.



వంటశాలను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలంలోని సోమాజిపల్లి ప్రాథమిక పాఠశాలలో పెరికల ఆదినారాయణ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు పెరికల అరుణ్ కుమార్ సుమారు 1 లక్ష రూపాయల పైన వెచ్చించి వంటశాల గదిని నిర్మించటం జరిగింది. గతంలో వీరు మండలంలో అన్ని పాఠశాలలకు శానిటైజర్, స్టాండ్స్, క్యారం బోర్డ్స్ అందించారు.ఈ సందర్భంగా వారికి విద్యాశాఖ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి,మండల విద్యాధికారి కృష్ణ , కాంప్లెక్స్ %ఎవీ% నాగార్జున, మాజీ ఉపసర్పంచ్ చందర్ నాయక్, ఉపాధ్యాయులు ప్రదీప్ కన్నా, వర్లు, పద్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు రాణి రుద్రమదేవి మహిళా సొసైటీ ప్రారంభం

నవతెలంగాణ చౌటుప్పల్ రూరల్

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోమటిరెడ్డి రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మీ దంపతుల సహృదయంతో అనాథ వృద్ధ, ఒంటరి మహిళల కోసం రూ.15 కోట్లతో నిర్మించిన మహిళా వృద్ధాప్య ఆశ్రమం రాణి రుద్రమదేవి మహిళా సొసైటీ-జనగామలో నేడు ఉదయం 10 గంటలకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి దినసరి సీతక్క అటవీ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖలతో ప్రారంభోత్సవం ఉంటుందని చౌటుప్పల్ మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరు పాల్గొని విజవతం చేయగలరని ఆకుల ఇంద్రసేనా రెడ్డి కోరారు.

ఎమ్మెల్యేకు మాజీ ఎంపీపీ ఘన స్వాగతం

నవతెలంగాణ భువనగిరి రూరల్



పట్టణ శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయానికి వచ్చిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మాజీ ఎంపీపీ దేవాలయ కమిటీ చైర్మెన్ తోటకూర వెంకటేష్ యాదవ్ ఘన స్వాగతం పలికారు. కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ఎమ్మెల్యే అయితే తాను 101 కొబ్బరికాయలు కొడతానన్న మొక్కును బుధవారం తీర్చుకున్నారు. అనంతరం భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోత్తంశెట్టి వెంకటేశ్వర్లుకు ఆలయ చైర్మన్ ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి రేణుక ఎల్లమ్మ తల్లి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, తోటకూర విజయలక్ష్మి వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

'ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా అమలుచేయాలి'



నవతెలంగాణ-భువనగిరి

ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) ను ఉచితంగా అమలు చేయాలంటూ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు భువనగిరి పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌పై తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బాబు జగ్జీవన్ రావ్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. అనంతరం ఆర్డిఓ ఆఫీస్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పథకంను గతంలో కాంగ్రెస్ నేతలు ఉచితంగా అమలు చేయాలని తెలిపిన విధంగా ఎల్ఆర్ఎస్ లబ్ధిదారులందరికీ ప్రభుత్వమే భరించాలని లేనియెడలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా రానున్న రోజుల్లో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జడల మాజీ అమరేందర్ గౌడ్ గారు, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్ ,మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, జడ్పిటిసి బీరు మల్లయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, బిఆర్ఎస్ పార్టీ వివిధ మండల అధ్యక్షులు జనగాం పాండు, పాటి సుధాకర్ రెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్, కౌన్సిలర్ పంగరెక్క స్వామి, నాయకులు ఇట్టబోయిన గోపాల్, సూరపల్లి రమేష్, లక్ష్మీనారాయణ గౌడ్, రమేష్ పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహజ్యోతి వర్తింపజేయాలి

నవతెలంగాణ-అడ్డగూడూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా గృహజ్యోతి పథకం మండలంలోని అర్హులైన ప్రతి నిరుపేదకి వర్తింపజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి వల్లంబట్ల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. అదేవిధంగా మండలంలో దాదాపు 200 యూనిట్ల లోపు విద్యుత్తును ఉపయోగించుకునే నిరుపేదలే ఎక్కువగా ఉన్నారని అన్నారు. ఈ పథకం నీరు కార్చకుండా ప్రభుత్వం ఇచ్చిన వీరితోపాటు గూడెపు ఎల్లయ్య, పోరెల్ల సంపత్, జిల్లా స్వామి తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-గుండాల

గ్రామ పంచాయతీ కార్మికుల 14 నెలల వేతన బకాయిలు వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గుండాల మండల కేంద్రంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం జీ.వో నెంబర్ 51ద్వారా తీసుకొచ్చిన మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుండాల మండలం నూనెగూడెం గ్రామంలో పారిశుధ్య కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్మికుల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శి రావులకోలు రమేష్‌ను కోరారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి తమ సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వ కాలంలో 34 రోజులు సమ్మె చేశారని గుర్తు చేశారు.రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న ప్రస్తుత ప్రభుత్వం గ్రామ పంచాయితీ కార్మికులకు గుదిబండగా మారిన మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి,ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ప్రతి నెల వేతనాలు చెల్లించాలని,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారి సమస్యలు పరిష్కారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కారోబార్ అమరవాది వెంకటేశ్వర్లు,పంప్ ఆపరేటర్ గూడ యాకయ్య పారిశుధ్య కార్మికులు గూడ రాజు,అన్నెపర్తి గిరిబాబు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ -దేవరకొండ

స్థానిక ఎంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల డబ్ల్యూఈసి, ఐసీసీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ రమావత్ రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రముఖ న్యాయవాది ఎస్. గౌరీ శంకర్ మాట్లాడుతూ రైట్ ఫర్ ఉమెన్ అండ్ అపోస్ యాక్ట్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోటీ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిసి కోఆర్డినేటర్ డాక్టర్ కె వృథు ,సిహెచ్ లింగమయ్య, డబ్ల్యూ సి కోఆర్డినేటర్ రేణుక, ఎస్ కే ఆరిఫా, గీత అధ్యాపకులు డాక్టర్ ఎస్ శారదా దేవి, జి లింగారెడ్డి ,జి కోటయ్య ,వెంకటేశం, నర్మదా, జగతి, కల్పన తదితర అధ్యాపక, అధ్యయపకేతర బృందంతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు

పెద్దవూర:ప్రస్తుతం మహిళలు అన్నీ రంగాలలో రానిస్తున్నారని ఎంపీపి చెన్ను అనురాధ సుందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఎంపీపి మాట్లాడుతూమహిళలు ఎదుర్కొనే సవాళ్లు, మహిళలు తమ పనిలో, గృహ జీవితాన్ని సమతుల్యం చేసుకోవడానికి చాలా కష్టపడు తున్నారని అన్నారు. శక్తి, ప్రేమ, త్యాగం, ధైర్యానికి స్త్రీ నిలువెత్తు నిదర్శనమని, పురుషులతో పోలిస్తే స్త్రీలే ఎక్కువ అన్న సత్యాన్ని పునరుద్ఘాటించారు. మహిళలు ఇప్పుడు స్వయం సమృద్ధి, బాగా అవగాహన మరియు ఆర్థికంగా స్వతంత్రంగా ఉన్నారని తెలిపారు.క్రీడలు, రాజకీయాలు, ఉద్యోగం,విద్యావేత్తలు, సైన్స్ ఇలా ప్రతి రంగంలో, మహిళలు అపారమైన విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మహిళా ఉద్యోగులను ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ పద్మావతి, ఏసిడీపీఓ సువర్ణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుంభా పార్వతి, కస్తూరిభా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుద్ధ్యం

- పట్టించుకోని అధికారులు...?
- సమస్యలకు నిలయాలుగా గ్రామపంచాయతీలు...!



నవతెలంగాణ- ఆత్మకూరు(ఎస్)

సర్పంచుల పదవి కాలం ముగియడంతో ప్రభుత్వం ప్రతి గ్రామానికీ ప్రత్యేక అధికారులను నియమించింది. వారి పర్యవేక్షణలో గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ అధికారులు గ్రామాలలో అందుబాటులో ఉండటం లేదు. దీని మూలంగా గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యం పడకేసింది. దీంతో గ్రామాలలో మురికి కాలువలలో చెత్త తీసే నాథుడే కరువయ్యాడు. దీంతో పాటు ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు గ్రామాల్లో ఉండాల్సిన ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఉండకపోవడంతో గ్రామ ప్రజల సమస్యలను పట్టించుకునే వారే కరువయ్యారు. అధికారులు ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు వెళ్తున్నారో తెలియని పరిస్థితి గ్రామ ప్రజలది. మండలంలోని నిమ్మికల్ గ్రామపంచాయతీ లోని ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శి పని బహు విచిత్రంగా ఉంది. రోజురోజు గ్రామంలో పారిశుధ్య పనులు మెరుగు పరచాల్సిన అధికారులు పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణ లో ఎస్సీ కాలనీ లో మురికి నీటితో బజారులు దర్శనమిస్తున్నాయి. మురుగు కాలువలను, వీధులను శుభ్రం చేయకపోవడంతో చెత్త పేరుకుపోయింది. దీని మూలంగా ప్రజలు అంటూ రోగాలకు, విష జ్వరాలకు గురవుతున్నారు. దళితవాడలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వీధిలో మురికి నీరు నిలువ ఉండటంతో దుర్వాసనతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతోపాటు రాత్రి వేళలో దోమలు ఎక్కువై నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

పంచాయితీ కార్యదర్శి హరికృష్ణ వివరణ

ఎస్సీ కాలనీలో మురుగు నీటి కాలువను పరిశీలన చేశాం. అక్కడ విధుల్లోకి నీరు రాకుండా ఉండాలంటే మోరి వేయవలసి ఉంది. జెసిబి తో కాలువ తీయించి మోరీలను వేసి మురుగునీరు వీధిలోకి రాకుండా చేసే ప్రయత్నంలో ఉన్నాం.గ్రామ పంచాయతీ సిబ్బంది తక్కువగా ఉండటం వలన అన్ని వీధులలో ఊడ్చటానికి ఇబ్బంది అవుతుంది. ప్రత్యేక అధికారి అనుమతి తీసుకొని తాత్కాలిక సిబ్బందిని నియమించి అన్ని వీధులను శుభ్రం చేసి మురుగు కాల్వలు పూడిక తీయిస్తాం . గ్రామ పంచాయతీకి అందుబాటులోనే ఉంటున్నాను.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ గోడౌన్‌లో గోల్మాల్

- తూకం వేయకుండా రేషన్ బియ్యం సరఫరా
- డీలర్ కు ప్రతినెల రెండు నుండి నాలుగు క్వింటాల వరకు లోటు
- ప్రతి నెల దాదాపు గోడౌన్ కు 200 క్వింటాల బియ్యం మిగులు



నవతెలంగాణ- తుంగతుర్తి

మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోడౌన్ లో ప్రతినెల బియ్యం గోడౌన్ నుండి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించి 101 రేషన్ షాపులకు పిడిఎస్ బియ్యం సంబంధిత కాంట్రాక్టర్ డీసీఎంలలో ఆయా గ్రామాలకు తరలిస్తున్నారు.అయితే గోడౌన్ నుండి బియ్యం సంబంధిత గ్రామానికి ఎగుమతి చేసేటప్పుడు బియ్యాన్ని తూకం వేసి పంపించాలి.కానీ అవేమీ లేకుండా సంబంధిత గోడౌన్ ఇంచార్జి బస్తాల లెక్కల వేసి సంబంధించిన డీలర్కు పంపిస్తున్నాడు,అయితే అట్టి బియ్యం బస్తా వాస్తవంగా 50 కేజీల 500 గ్రాములు ఉండవలసి ఉండగా 48 కిలోల నుండి 49 కిలోల వరకే బియ్యం బస్తా ఉండడంతో ప్రతి బస్తా రెండు కిలోలకు పైగా తక్కువ రావడంతో తమకు వచ్చిన 200 బస్తాల్లో బస్తాకు రెండు కిలోల చొప్పున తగ్గితే 4 క్వింటాళ్లకు పైగా బియ్యం తక్కువగా వస్తుందని డీలర్లు లబోదిబోమంటున్నారు.తమ రేషన్ దుకాణానికి బియ్యం ఎగుమతి చేసేటప్పుడు తప్పనిసరిగా తూకం వేసి పంపించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా గోడౌన్ ఇంచార్జి మా మాటలు ఖాతరు చేయకుండా బస్తాల లెక్కన వేస్తున్నాడని పలువురు డీలర్లు ఆరోపిస్తున్నారు.తమకు తూకం వేసిన అనంతరం బియ్యం బస్తాలు వేయాలని చెపుతున్న గోడౌన్ ఇంచార్జి పట్టించుకోవడంలేదని దీంతో ప్రతి నెల తమకు రెండు నుండి నాలుగు క్వింటాళ్ల బియ్యం తక్కువ వస్తుందని అంటున్నారు.సంబంధిత అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు మిగిలిన బియ్యం ఎక్కడ అని తమను ప్రశ్నిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని వాపోతున్నారు. తాము ఎన్నిసార్లు ఇన్చార్జికి మొరపెట్టుకున్న తమ మాటలను బేఖాతరు చేస్తూ తక్కువ బియ్యాన్ని పంపుతున్నాడని డీలర్లు ఆరోపిస్తున్నారు.ఈ విధంగా ఒక షాప్ కు రెండు నుండి మూడు క్వింటాళ్ల బియ్యం తరుగు వస్తుందని 100 షాపులకు లెక్క చేస్తే దాదాపుగా 200 కింటాలుకు పైగా బియ్యం తక్కువ పంపుతున్నారని మిగిలిన అట్టి బియ్యాన్ని అధికారులు ఏం చేస్తున్నారని డీలర్లు ప్రశ్నిస్తున్నారు.ఇట్టి బియ్యాన్ని గోడౌన్ ఇంచార్జి సంబంధిత వ్యక్తులతో కలిసి నల్ల బజారుకు తరలిస్తున్నారని ఆరోపణలు వెళ్ళు వెత్తుతున్నాయి.ఈ తతంగం గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతుందని ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని పలువురు చర్చించుకుంటున్నారు.గతంలోనే డీసీఎం లో వ్యాన్లలో బియ్యాన్ని తరలిస్తూ పట్టుబడ్డ సంఘటనలు అనేకం ఉన్నాయి ఇవన్నీ జరుగుతున్న సంబంధిత అధికారులు కాసులకు కక్కుర్తి పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.బియ్యాన్ని సంబంధిత డీలర్లకు గోడౌన్ నుండి పంపేటప్పుడు తప్పనిసరిగా తూకం వేసి పంపించాలని సంబంధిత గ్రామాల డీలర్లు కోరుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రతి రేషన్ దుకాణంకు బియ్యాన్ని తూకం వేసి పంపించాలని డీలర్ కోరుతున్నారు.

పౌరసరఫరాల డీఎం రాములు వివరణ

ఈ విషయంపై డిఎంను వివరణ కోరగా తాను రెండు నెలల క్రితమే జిల్లాకు వచ్చానని, ఈ విషయంపై త్వరలో ఇంచార్జ్తో కలిసి తప్పనిసరిగా తూకం వేసిన అనంతరం రేషన్ బియ్యాన్ని సంబంధిత రేషన్ డీలర్లకు పంపించడం కోసం ఆదేశాలు జారీచేరినట్లు తెలిపారు. త్వరలో గోడౌన్ కు వచ్చి సిబ్బందికి సూచనలు చేయనున్నట్లు తెలిపారు.



ఎల్ఆర్ఎస్ పై ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రజల్ని దోచుకునేందుకేనా ఎల్ఆర్ఎస్
- ధర్నా లో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

నవతెలంగాణ- దేవరకొండ

ఎల్ఆర్ఎస్ పై ఇచ్చిన హామీని మరచి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ఆరోపించారు. ఎల్ఆర్ఎస్ పై ఫీజు వసూలు చేయడానికి నిరసిస్తూ బుధవారం స్థానిక బస్టాండ్ వద చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు . ఎల్ఆర్ఎస్ వద్దు అంటూ మాట్లాడిన రేవంత్, భట్టి విక్రమార్క, సీతక్క, కోమటిరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల మంది పై కనీసం లక్ష రూపాయల చొప్పున రూ.20వేల కోట్ల భారాన్ని మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, కంకణాల వెంకట్ రెడ్డి,ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి,బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు వెలుగురి వల్లపు రెడ్డి,రాజినేని వెంకటేశ్వర రావు,రమావత్ దస్రు నాయక్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,గాజుల ఆంజనేయులు,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,ముక్కమల్ల బాలయ్య,ఉజ్జిని విద్యాసాగర్ రావు,కేసాని లింగా రెడ్డి,మేకల శ్రీనివాస్ యాదవ్,రమావత్ మోహన్ కృష్ణ,ఉజ్జిని నరేందర్ రావు,మాధవరం జనార్ధన్ రావు,రమావత్ రమేష్,మునగాల అంజి రెడ్డి,మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,కేతావత్ శంకర్ నాయక్,భగవంతు రావు, తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ పార్లమెంటును బీసీలకు కేటాయించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికలలో నల్గొండ పార్లమెంటును అన్ని రాజకీయ పార్టీలు బీసీలకే కేటాయించాలని బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం ఆ సంఘం సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో నల్గొండ జిల్లాలో ఒక్క బీసీ ఎమ్మెల్యే కూడా లేకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నది బీసీలు కాబట్టి ప్రభుత్వం బీసీలను చిన్నచూపు చూడకుండా జనాభా ధమాస ప్రకారం బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికలలో నల్గొండ జిల్లాలో అత్యధికంగా బీసీ ఓట్లే ఉన్నందున ప్రతి రాజకీయ పార్టీ నల్గొండ పార్లమెంటును బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంటులో 8 పార్లమెంటు స్థానాలు బీసీలకే కేటాయించాలన్నారు. బీసీలు ప్రతి రాజకీయ పార్టీకి వెన్నుదండగా ఉంటూ పార్టీల జెండాలు మోస్తూ జిందాబాద్ కొడుతున్నారే తప్ప ఏ రాజకీయ పార్టీ కూడా బీసీలను గుర్తించి సముచిత స్థానం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్న కొన్ని రాజకీయ పార్టీలకు త్వరలోనే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. రాజకీయ పార్టీలు స్పందించి తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ఎన్ని పార్లమెంట్లో కేటాయిస్తారో తక్షణమే చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్ల పొడి శ్రీనివాస్, రాయించు నరసింహ, చిలకల మురళి యాదవ్, పగిళ్ల అనిల్ కుమార్, నరేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



వన్ టౌన్ సీఐగా సుధాకర్ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ- మిర్యాలగూడ

మిర్యాలగూడ వన్ టౌన్ సీఐ గా సుధాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన పిఎన్డి ప్రసాద్ సొంత జిల్లా కావడంతో పార్లమెంట్ ఎన్నికల దృశ్య ప్రసాద్ హైదరాబాద్ చేశారు. హైదరాబాదులో పని చేసే సుధాకర్ను మిర్యాలగూడ వన్ టౌన్ కు బదిలీ చేయగా బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రజల సహకారంతో శాంతిభద్రతలను పరిక్షిస్తానని తెలిపారు.

వ్యవసాయ కార్మికులకు ఉచిత బీమా సౌకర్యం కల్పించాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య

నవతెలంగాణ-చిట్యాల



వ్యవసాయ కార్మికులందరికీ ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం రోజున చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా జరిగిన సభలో కూలీలనుదేశించి ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ కార్మికుడు ప్రమాదంలో మరణిస్తే పాలకులు ఆదుకునే స్థితిలో లేకపోవడం మూలంగా ఆ కుటుంబం వీధిన పడే పరిస్థితి దాపురించిందని కుటుంబాన్ని ఆదుకోవడం కోసం ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తూ 20 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు పనిచేసే చోట ఫోటోలు తీయాలని అప్లోడింగ్ చేస్తేనే హాజరు పడే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేయడం వలన ఇంటర్నెట్ సౌకర్యం పనిచేస్తున్న ప్రాంతంలో కలవకపోతే హాజరు పడకపోవడం మూలంగా ఉపాధి కార్మికులు నష్టపోతున్నారని వెంటనే అప్లోడింగ్ విధానాన్ని ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి 12,000 సంవత్సరానికి ఇచ్చి ఆదుకుంటామని చెప్పారు దాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చినవెంకులు. గ్రామ అధ్యక్షులు పులిపెల్లి లలిత. ప్రధాన కార్యదర్శి సిపంగి కవిత .నాయకులు నూనె పద్మ. బుర్రి శేఖర్ రెడ్డి. నర్రా అలివేలు. వనము అండాలు. బుర్రి లక్ష్మమ్మ. రెమిడాల ముత్యాలు. దూదిగం సాలమ్మ. బెల్లపు పద్మ. జ్వాలా పార్వతమ్మ . తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి పర్వదిన కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- నార్కట్ పల్లి



శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం, చెరువుగట్టు దేవస్థానమునందు మహా శివరాత్రి , అమావాస్య పర్వదినముల కార్యక్రమములు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కరపత్రాలను నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆలయ అధికారులు అర్చకులతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పండుగలు ప్రేమ, సోదర భావం, అభిమానంతో పాటు ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉన్న శ్రీ పార్వతీ జడలరామలింగేశ్వర స్వామి దేవస్థానము, చెరువుగట్టు నందు :08-, శుక్రవారము రోజునమహాశివరాత్రి పర్వదినము , . 10-న, ఆదివారము రోజున అమావాస్యపర్వదినములు వైభవంగా నిర్వహించుటకు కావలసిన ఏర్పాట్లను చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య కార్యనర్వహణ అధికారి సిరికొండ నవీన్ ప్రధాన అర్చకులు పోతుల పాటి రామలింగేశ్వర శర్మ గ్రామ మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణ, రమేష్, దేవాలయ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చెరువుగట్టులో కార్యక్రమాలు ఇలా..

మహాశివరాత్రి పర్వదిన మున ప్రాత: కాలార్చన, ఏకాదశ రుద్రాభిషేకములు, సహస్ర నామార్చన, భక్తులచే అభిషేకములు . సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహిస్తున్నట్లు. ఆలయ కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్ పేర్కొన్నారు అదేవిధంగాఅమావాస్య పర్వదినము సందర్భంగా గట్టుపైన మహామండపము నందు శ్రీ స్వామివారికిలక్షపుష్పార్చన కార్యక్రమము అత్యంత వైభవముగా నిర్వహించనున్నట్లు చెప్పారు. మహాశివరాత్రి ,అమావాస్య పర్వదినములకు . 08-నుండి 11- వరకు భక్తులు అధికసంఖ్యలోవస్తారని వారి కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.



అంతర్రాష్ట్ర డీజిల్ దొంగల అరెస్ట్

- రూ. 6 లక్షల నగదు,700 లీటర్ల డీజిల్, 3ఇన్నోవా వాహనాలు, ఒక జైలో వాహనం స్వాధీనం
- వివరాలు వెల్లడించిన మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు

నవతెలంగాణ- నల్లగొండ టౌన్

గత కొన్ని రోజులుగా నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో రహదారుల వెంబడి పార్క్ చేసి ఉన్న లారీల నుండి డీజిల్ దొంగతనానికి పాల్పడుతున్న ఆరుగురు అంతర్రాష్ట్ర ముఠా సభ్యులు అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పల్నాడు జిల్లా సీతారాంపురం తండా కు చెందిన ఆరుగురు వ్యక్తులు జిల్లా నుండి 3 ఇన్నోవా వాహనాలు 1 జైలో వాహనాలలో రాత్రి సమయంలో నల్గొండ, సూర్యాపేట జిల్లా పరిదిలోని హైవేల వెంబడి పార్క్ చేయబడి ఉన్న లారి లను టార్గెట్ గా చేసి, డ్రైవరులు నిద్రమత్తులో ఉన్నది గమనించి లారీ డీజిల్ ట్యాంక్ తాళాలు పగలగొడతారు. వారి దగ్గర ఉన్న పైపు సహాయంతో డీజిల్ ను క్యాన్ లలో నింపుకొని ఇన్నోవా, జైలో వాహనాలలో ఎవరికి ఎలాంటి అనుమానం రాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలించి , దొంగిలించిన డీజిల్ ను అమ్ముకొని సొమ్ము చేసుకునేవారు. గత నెల రోజులుగా దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన నేనవత్ టాకు నాయక్ వీరి వద్ద నుండి సుమారు 1500 లీటర్ల డిజిల్ ను తక్కువ దరకు కొనుగోలు చేశారు. సదరు వ్యక్తి నుండి ప్రస్తుతం 700 లీటర్ల డిజిల్ ను స్వాధీన పరుచుకున్నారు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడు. నేర పరిశోధనలో భాగంగా బుధవారం తెల్లవారు జాము న వాడపల్లి ఎస్సై తన సిబ్బంధి తో కలసి పెట్రోల్లింగ్ లో భాగంగా ఆర్టిఏ బార్డర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనికి నిర్వహిస్తుండగా అదే సమయంలో సదరు నేరస్తులు ఆరుగురు రెండు రెండు ఇన్నోవా వాహనాలలో ఆంధ్ర వైపుకు వెళ్తున్నారు. వారిపై అనుమానం కలిగి వాహనాలను తనికి చేయగా అందులో డీజిల్ క్యాన్ లు ఉన్నాయి. పైప్ లు కలిగి ఉండగా వారిని పట్టుబడు చేసి విచారించగా సదరు వ్యక్తులు తాము చేసిన నేరం ను ఒప్పుకున్నారు. దీంతో పోలీసులు బాణావత్ బాలబద్దునాయక్,బాణావత్ గోవింద్ నాయక్, మేరజుత్ శ్రీను నాయక్, ముడావత్ వెంకటేశ్వర్లు నాయక్, వద్య రాజు నాయక్, మేరజుత్ బాబ్రీ నాయక్ లను అదుపులోకి వీరి వద్ద నుండి 6 లక్షల రూపాయల నగదు,700 లీటర్ల డీజిల్,మూడు ఇన్నోవా వాహనాలు,ఒక జైలో వాహనం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.ఈ కేసును చేధించి ప్రజలకు పోలీస్ ల పై మరింత నమ్మకం కలిగేలాచేసిన మిర్యాలగూడ సీఐ, వాడపల్లి ఎస్సై సిబ్బంది ని డీఎస్పీ అభినందించారు.

పంచాయతీ కార్యదర్శులకు వార్నింగ్

- టార్గెట్ పేరుతో మెమోలు జారీ
- లక్ష్యాన్ని పూర్తి చేసినా తప్పని తిప్పలు
- మాపై కక్ష సాధింపే
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు
- డిజిటల్ కీ కోసం 5 వేలు వసులు
- నెల గడిచిపోయిన ఇవ్వలేదంటూ ఆరోపణలు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

గ్రామపంచాయతీల పన్నుల వసూలులో టార్గెట్ పూర్తి చేయలేదని జిల్లావ్యాప్తంగా ఉన్న 844 గ్రామ పంచాయతీ కార్యదర్శులకు జిల్లా పంచాయతీ అధికారులు మెమొలు జారీ చేశారు. పన్ను వసూలులో ఎందుకు వెనుకబాటు పడ్డారో రెండు రోజుల్లో తెలియపరచాలని, ఈనెల 12వ తేదీలోగా ప్రతి ఒక్క పంచాయతీ కార్యదర్శి 100 శాతం టార్గెట్ ను పూర్తి చేయాలని అందులో పేర్కొన్నారు. అయితే ఇంతవరకు బాగానే ఉన్నా కొంతమంది కార్యదర్శులు తమ లక్ష్యాన్ని పూర్తి చేసి 100 శాతం పన్నులు వసూలు చేసిన కూడా మేమో అందుకోక తప్పలేదు. కాగా మెమోలు అందుకున్న పంచాయతీ కార్యదర్శులు మాత్రం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ విధులనే కాకుండా ఇంకా అనేకరకాల పనులను చేస్తూ మానసికంగా ఒత్తిడికి లోనవుతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో అధికారులు ఇలా చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి పన్నుల వెనుక బాటుకు గతంలో పనిచేసిన సర్పంచ్ లే ప్రధాన కారణంగా పలువురు ఆరోపిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే పన్ను వసూలు చేయడానికి సర్పంచులు సుముఖత చూపలేదని అలా చేస్తే ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని భావించారని, వెనుకబాటుకు కారణం అదేనని పేర్కొంటున్నారు. తమకు మెమోలు జారీ చేయడం ముమ్మాటికి కక్ష సాధింపు తప్ప మరొకటి కాదని ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉంటే లక్ష్యాన్ని పూర్తి చేసిన తమకు పంచాయతీ అధికారులు ఎందుకు మెమోలు జారీ చేశారో అర్థం కావటం లేదని కొంతమంది పంచాయతీ కార్యదర్శులు విస్మాయం వ్యక్తం చేస్తున్నారు.

అక్రమంగా 5 వేలు...

సర్పంచుల పదవీకాలం ముగిసే ఒక్కరోజు ముందుగానే డిజిటల్ కి కోసం ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శి నుండి 5000 రూపాయలను వసూలు చేసినట్లు పలువురు పంచాయతీ కార్యదర్శులు ఆరోపిస్తున్నారు. గత జనవరి 31వ తేదీన పంచాయతీ కార్యదర్శులకు తెలియకుండానే ఎంపీ ఓలు పిఎఫ్ఎంఎస్ నుండి డిపిఓ కార్యాలయ అకౌంట్ లో నేరుగా జమ చేసినట్లు పేర్కొంటున్నారు.వాస్తవానికి డిజిటల్ కీ కి అయ్యే ఖర్చు 1500 రూపాయలు లోపే, ఒకవేళ ప్రత్యేక అధికారి డీజిల్ కీ కోసం కూడా అయితే మరొక 1500 అవుతుంది. అంటే మొత్తం 3000 రూపాయల లోపే అవుతుంది. కానీ ఇక్కడ మాత్రం జిల్లా పంచాయతీ అధికారికి కూడా తెలియకుండానే ఆ సెక్షన్ కు సంబంధించిన ఓ అధికారి 5 వేల రూపాయలను వసూలు చేసినట్లు ఆరోపిస్తున్నారు. 5 వేల రూపాయలను ఎందుకు వసూలు చేశారో.. తమకు అర్థం కావటం లేదంటూ వాపోతున్నారు. ఇంత చేసిన



GOVERNMENT OF TELANGANA

OFFICE OF THE DISTRICT PANCHAYAT OFFICER NALGONDA

MEMO

Sub: - PANCHAYATS – Gram Panchayats – Negligence of duties – Not collected the tax collections as per Demand register / online report during the financial year 2023-2024 – Explanation called for – Regarding

>>>><<<

The Telangana Panchayat Raj Act, 2018 says that, under **Section 65 (2), the House-tax shall be levied once in every year and all the demand notices shall be served within a month from the commencement of financial year. Total collection of the house tax shall be completed within three months from the date of issue of demand notice.**

But, Smt./Sri/Kum. Panchayat Secretary, Grade IV, Gram Panchayat, of Mandal who is primarily responsible for collection of total demand of all taxes and non-taxes receipts as per Section 43 [xiv] of TSPR Act, 2018, failed to collect tax amount of Rs. 12258/- (Demand) for the year 2023-2024 of Gram Panchayat, of Mandal, and collected only Rs. 12258/- i.e. (100%) of the demand.

Therefore, Smt./Sri/Kum. Panchayat Secretary, Grade IV, Gram Panchayat, of Mandal is directed to submit his/her explanation within (2) days as to why disciplinary action should not be taken against him/her as per CCA Rules, 1991 for the above lapse.

Also, Smt./Sri/Kum. Panchayat Secretary, Grade IV, Gram Panchayat, of Mandal is directed to collect the balance tax amount of Rs. 0/- of the concerned Gram Panchayat by 12-03-2024 without fail. If failed to collect balance taxes within the stipulated time, action will be initiated against him/her as per CCA Rules, 1991.

DISTRICT PANCHAYAT OFFICER NALGONDA

To

నేటికీ తమకు డిజిటల్ కీ అందలేదని గ్రామపంచాయతీ కార్యదర్శులు పేర్కొంటూ ఉండగా, పంచాయతీ అధికారులు మాత్రం డిజిటల్ కీలను అందజేశామని పేర్కొనటం గమనార్హం.

సెలవు దినాలలో స్పెషల్ డ్రైవ్ లు...

ప్రత్యేక అధికారుల పాలన వచ్చి నెల రోజులు గడిచిపోయినప్పటికీ ఇంతవరకు (పిఎఫ్ఎంఎస్) పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సిస్టం డిజిటల్ కీలు గానీ, జనరల్ ఫండ్ (ఎస్ ఎఫ్ సి) స్టేట్ ఫైనాన్షియల్ ఫండ్ నిధులు నుంచి డబ్బులు డ్రా జేసుకోవడానికి స్పెసిమెన్ సిగ్నేచర్ లు గాని ఇవ్వకుండా, గ్రామాలలో పనులు చేయాలంటూ ఒత్తిడి చేస్తున్నారని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన చెందుతున్నారు. ఐదు నెలల నుండి ఓపిఎస్ లకు, రెండు నెలల నుండి జేపీఎస్ లకు జీతాలు అందలేదని పేర్కొంటున్నారు. నాలుగైదు నెలల నుండి గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతం డబ్బులు ఇవ్వడానికి జీపి లలో నిధులు లేవని.. ఇవన్నీ సమస్యలను పట్టించుకోకుండా, పరిష్కరించకుండా పనులు చేయాలని ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. ఆదివారాలు, పండగ రోజులు, ఇతర సెలవు దినాలలో కూడా సెలవులు ఇవ్వకుండా కూడా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లు, స్పెషల్ వాటర్ డ్రైవ్ లు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడుతున్నారు. ఒకపక్కజీతాలు రాక ఇబ్బంది పడుతుంటే, మెమో లు ఇవ్వటం ఎంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మెమొలు జారీ చేసింది వాస్తవమే..

కాశ మురళి (జిల్లా పంచాయతీ అధికారి)



జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు అందరికీ మెమొలు పంపించాం. వారు టార్గెట్ పూర్తి చేయలేదు. గత జూలై 31 నాటికి 100శాతం పన్ను వసూలు చేయాల్సి ఉంది. అది నేటికీ పూర్తి కాలేదు. పన్నులు వసూలు చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి. ఈనెల 12వ తేదీ వరకు టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించాం. అప్పటికి పూర్తి కాకపోతే కలెక్టర్ ఆదేశానుసారం నిర్ణయం.డిజిటల్ కీలను కూడా అందరికీ అందజేశాం.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | మార్చి 07, 2024 | www.navatelangana.com

వ్యవసాయ సలహాల కోసమే రైతు నేస్తం

నవతెలంగాణ - త్రిపురారం

తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేడు రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల్లో రైతు నేస్తం పేరిట వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ప్రారంభం అయిన నేపథ్యంలో బుధవారం నాగార్జున సాగర్ నియోజక వర్గం లో త్రిపురారం రైతు వేదిక ను ఎంపిక చేయడం తో వీడియో కాన్ఫరెన్స్ ను ప్రారంభించిన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కోటి రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు సలహాలు, సూచనలు విత్తనాల ఎంపిక మొదలగు విషయాల పై రైతులకు అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనవత్ భారతి , ఏ డీ సందీప్ మండల వ్యవసాయ అధికారి పార్వతి చౌవాన్, జానకి రాములు, ఏ ఈ ఓ లు. స్వాతి, నాగరాజు, స్వాతి, కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, రాములమ్మ, సాయి , అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, ఏ ఈ ఓ లు రైతులు శ్యాం సుందర్ రెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

డాక్టరేట్ అందుకున్న శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ- దేవరకొండ



మండలంలోని కొమ్మ పల్లి గ్రామానికి చెందిన డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ఏషియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ న్యూఢిల్లీ, గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ శాంతి సమావేశంలో వివిధ రంగాల్లో విశేష కృషి చేసినవారికి విశిష్ట డాక్టరేట్ కేటాయిస్తారు. హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ లో ఇంటర్నేషనల్ మెంబర్షిప్ కల్పించారు. ఈ అవార్డును అందించిన వారిలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,జి హెచ్ ఆర్ టి ఇంటర్నేషనల్ చైర్మన్ డాక్టర్ హెచ్ఆర్ రెహ్మాన్,జిహెచ్ ఆర్ టి ఇన్చార్జి రేణుక లింగాల, ప్రెసిడెంట్ నైనం పల్లి శ్రీను, సెక్రెటరీ పరంజిత్ సింగ్, సలీమా ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

మండుతున్న ఎండలు

- ఉమ్మడి జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు
- గుండె, బీపీ, షుగర్ బాధితులకు ప్రాణ ప్రమాదం

నవతెలంగాణ -నల్గొండ టౌన్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. మార్చి మూడోవారంలోనే బానుడి భగభగలు భయపెట్టిస్తున్నాయి. బుధవారం అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 38 డిగ్రీలు నమోదైంది. గతేడాది ఇదే రోజున గరిష్ట ఉష్ణోగ్రత 34.0 డిగ్రీలు మాత్రమే నమోదైంది. ఉదయం 9గంటల నుంచే ఎండ వేడిమి మొదలవుతుండగా సాయంత్రం 6 దాటినా తీవ్రత తగ్గడంలేదు. రాత్రి ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఎండ వేడిమికి ప్రజలు బయటకు రావాలంటే జంకుతున్నారు. మార్చిలోనే ఇలా ఉంటే ఏప్రిల్, మేనెలల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఓ వైపు మండుతున్న ఎండలు, మరోవైపు వడగాడ్పులు ఉమ్మడి జిల్లావాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. క్రమంగా ఎండల తీవ్రత పెరుగుతుండడం, గాలిలో తేమ శాతం గణనీయం గా తగ్గిపోయి ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం పూట నిప్పుల కొలిమిలా మారి అత్యవసరం అయితే తప్ప జనాలు బయటకు రాలేని పరిస్థితి. ఇకమధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 4గంటల వరకు భానుడి ప్రకోపం కారణంగా ఎక్కడ చూసినా కర్ఫ్యూ వాతావరణం కనిపిస్తోంది. నల్లగొండ జిల్లాలో వారం రోజులుగా గరిష్ఠ ఉష్ణోగ్రత 36 డిగ్రీలకు తగ్గకపోగా యాదాద్రి జిల్లాలో సగటున 35.7, సూర్యాపేట జిల్లాలో 37.0 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.



వడదెబ్బ ప్రభావాన్ని గుర్తించడం ఇలా..

చెమట పట్టకపోవడం, శరీరం పొడిబారి, ఎర్రగా మారడం, తలనొప్పి, దురదలు, వాంతులు, స్పృహ కోల్పోవడం జరుగుతుంది.

ప్రమాదం ఎక్కువగా ఎవరికంటే...

వృద్ధులు, చిన్నపిల్లలు, క్రీడాకారులు,ఎండ ప్రాంతాల్లో పనిచేసేవారు, గుండె, షుగర్, బీపీ రోగులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది.

గుండె, బీపీ రోగులకు ప్రాణాపాయం : డీఎంహెచ్ఓ కొండలరావు



పనిచేసేవాళ్లు, ప్రయాణం చేసేవాళ్లు వడదెబ్బకు గురవుతారు. బీపీ, షుగర్, గుండె సంబంధిత వ్యాధిగ్రస్థులు త్వరగా పనులు ముగించుకుని ఇళ్లకు చేరుకోవాలి. సాయంత్రం ఆలస్యంగా బయటకు వెళ్లాలి. లేదంటే డీహైడ్రేషన్‌కు గురవుతారు. ఎక్కువ మోతాదులో తాగునీరు తీసుకోవాలి. శరీరంలో 70శాతం నీళ్లే ఉంటాయి. 5 నుంచి 10శాతం తగ్గినా వీరు షాక్‌లోకి వెళ్లే అవకాశం ఉంటుంది. దీంతోపాటు రక్తం చిక్కబడి గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుంది. యువకులకు వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుంది. శరీరంలో ఉన్న లవణాలు అన్నీ వెళ్లిపోయి బీపీ డౌన్‌అయి కుప్పకూలే అవకాశంఉంటుంది. మగతగా ఉండడం, తిమ్మిర్లు, పడిపోతున్నట్లుగా అనిపించడం వంటివి వడదెబ్బ లక్షణాలు. తెల్లటి దుస్తులు, టోపీ వంటివి మాత్రమే ధరించాలి. దేశీయంగా దొరికే పానియాలు సేవించాలి. చేతిలో వాటర్ బాటిల్ తప్పనిసరిగా తీసుకెళ్లాలి.

రైతు సమస్యలను పరిష్కరించేందుకే 'రైతు నేస్తం'

- వీసీ ద్వారా రైతులు నేరుగా మాట్లాడి సలహాలు పొందవచ్చు
- ఎక్కువ లాభాలు గడించాలనే వీడియో కాన్ఫరెన్స్ సిస్టం
- మొదటి దశలో 110 రైతు వేదికలో విధానం అమలు
- ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



ప్రభుత్వమే రైతుల వద్దకు వచ్చి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు రైతు నేస్తం పేరున వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే విధానాన్ని ప్రవేశపెట్టినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే వీడియో కాన్ఫరెన్స్ పద్ధతిని రైతు నేస్తం కార్యక్రమాన్ని ఆన్లైన్ ద్వారా ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ శాస్త్రవేత్తలతో రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేరుగా ముఖాముఖి మాట్లాడి సూచనలు, సలహాలు తీసుకోవచ్చని, దుక్కి దున్నింది మొదలు పంట ఇంటికి వచ్చేవరకు రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందుతాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని రైతువేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు చేస్తున్నామని, మొదటగా ప్రయోగాత్మకంగా 110 రైతు వేదికలలో ఈ విధానాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. అలాగే పంటల బీమా పథకం కింద రైతుకు ఏ కష్టం వచ్చినా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం.రఘునందన్ రావ్ తదితరులు ఆన్లైన్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా తిప్పర్తి ఎర్ర చెరువు సాగర్ నుండి రైతు బాలకృష్ణ మాట్లాడుతూ తాను ఐదు ఎకరాలలో ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్నానని, అంతకుముందు రసాయనిక ఎరువులతో పంటలు పండించడం వల్ల ఎన్నో నష్టాలు చూశానని, 2019 తర్వాత తాను ప్రకృతి సేద్యం ద్వారా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలతో పంటలు పండిస్తున్నానని తెలిపారు. తానే స్వయంగా కషాయము, పురుగుమందులు తయారు చేసుకుంటున్నానని, మిరప పండించి కారంపోడి తయారుచేసి నల్గొండలోని ఉద్యోగులకు, అలాగే ఆస్ట్రేలియా, యూఎస్ఏ వంటి దేశాలకు సైతం పంపిస్తున్నానని, తాను ఎకరాకు 6 లక్షల రూపాయల లాభం సంపాదిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయంలో నూతన విధానాలు, సాంకేతికతను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు నేస్తం పేరు మీద వీడియో కాన్ఫరెన్స్ విధానాన్ని ఏర్పాటు చేయడం రైతులకు ఎంతో లాబదాయకమని ముఖ్యంగా చీడ, పీడలను లను నివారించి మంచి లాభాలు పొందేందుకు సేంద్రియ వ్యవసాయం చేసేందుకు ఇది ఒక చక్కటి అవకాశం అని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బాలకృష్ణను అభినందించారు.వివిధ జిల్లాల నుండి పలువురు రైతులు వారి అనుభవాలను ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంచుకున్నారు. కాగా తిప్పర్తి నుండి జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ రవి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, ఎంపీపీ ఎం. విజయలక్ష్మి, పిఏసిఎస్ అధ్యక్షులు సంపత్ రెడ్డి, ఏవో సన్నీ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సవాళ్లను ఆలోచనతో ఛేదించాలి

- ఉస్మానియా విశ్వవిద్యాలయం లా అధ్యాపకులు ఆచార్య జీబీ రెడ్డి



నవతెలంగాణ- నార్కట్‌పల్లి

సవాళ్లను చిరు ఆలోచన, అచంచలమైన విశ్వాసాన్ని జోడించి ఆచరణలో పెడితే పేటెంట్‌గా రూపాంతరం చెందుతుందనీ ఉస్మానియా విశ్వవిద్యాలయం లా అధ్యాపకులు ఆచార్య జీబీ రెడ్డి పేర్కొన్నారు బుధవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఐపిఆర్ సెల్ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ, తెలంగాణ ప్రభుత్వ శాస్త్ర , సాంకేతిక మండలి సహకారంతో నిర్వహించిన ఒకరోజు సెమినార్‌కు ముఖ్య అతిథులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలా అధ్యాపకులు ఆచార్య జీబీ రెడ్డి, ప్రశాంతి, ఎంజియు ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మేధో సంపత్తి హక్కులపై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆచార్య జిబి రెడ్డి మాట్లాడుతూ సవాళ్లను స్వీకరించి చిరు ప్రయత్నంతో ఆలోచనలను వదిలిపెట్టి ఆచరిస్తే పేటెంట్ అవుతుంది అన్నారు. దేశంలో , ప్రపంచవ్యాప్తంగా జరిగిన ఆవిష్కరణలు వాటి యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. మన దేశంలో సైతం అద్భుతమైన ఆవిష్కరణలకు ఉన్న అవకాశాలను వివరించారు. నిత్యం వాడుకలో ఉన్న అనేకమైన చిన్న చిన్న వస్తువులపై సైతం వందల సంఖ్యలో నమోదైన పేటెంట్ల అంశాన్ని గుర్తు చేశారు. అనంతరం లా కళాశాల అధ్యాపకురాలు ప్రశాంతి మాట్లాడుతూ భారత దేశ సాంప్రదాయక జ్ఞానం ప్రపంచ దేశాలకు దిక్సూచి అన్నారు.ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఐ పి ఆర్ పై అవగాహన , కొత్త ఆవిష్కరణలు అక్కడ మీకు వాతావరణాన్ని మరింత మెరుగుపరచగలరన్నారు. తెలంగాణ శాస్త్ర సాంకేతిక మండలి రిసర్చ్ అసోసియేట్ అనిల్ కుమార్ మాట్లాడుతూ కొత్త ఆలోచనలకు తెలంగాణ ప్రభుత్వం సహాయ సహకారాలు అందించడంలో ముందుం టుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి టు విసి ఆచార్య అంజిరెడ్డి, ఐపిఆర్ సెల్ డైరెక్టర్ దోమల రమేష్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా డా ప్రేమ్ సాగర్, డా వై ప్రశాంతి, డా రమేష్, డా బిక్షమయ్య డా మశ్చేందర్. తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం

- మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్

నవతెలంగాణ -నేరేడుచర్ల



రానున్న వేసవి కాలంలో పుర ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్ అన్నారు.బుధవారం మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కౌన్సిల్ సమావేశంలో పట్టణ ప్రజల నీటి సమస్యల పరిష్కారానికి 15వ ఆర్థిక సంఘం నిధులు 19 లక్షలు కేటాయిస్తూ కౌన్సిల్ ఆమోదం తెలిపారు. పట్టణంలో ఉన్న 15 వార్డులకు గాను వార్డుకు లక్ష రూపాయలు వంతున కేటాయించారు. హరితహారం మొక్కలు, అదనపు పనులకు 4 లక్షలు కేటాయించారు.ఒకటో వార్డు కౌన్సిలర్ కొనతం చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ పట్టణ, మండల అభివృద్ధికి సహకరించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరిన వెంటనేఆయన డీఎంఎఫ్టి నిధులునేరేడుచర్ల పుర పాలకకు 15 లక్షలునేరేడుచర్ల మండలానికి 29 లక్షలు మొత్తం 44 లక్షల కేటాయించారని సభాముఖంగా మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. మిషన్ భగీరథ నీళ్ళు రావడంలేదని కొత్త బోర్లు వేయించి ఉన్న వాటిని రిపేర్ చేసి అయిన పట్టణ ప్రజలకు ఎండాకాలం నీటిని సరఫరా చేస్తామని తెలిపారు.విద్యుత్ స్తంభాలకు అనుకొని ఉన్న చెట్లను వెటనే తొలగించాలని ఏ ఈ పందిరి శ్రీనివాస్ కి సూచించారు.మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ నుండి కమలా నగర్ వరకు కంకర తేలి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్యాచ్ వర్క్ చేయాలని ఏఈ స్వాతికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, కౌన్సిలర్ రనపంగ నాగయ్య, షేక్ బాషా,తాళ్లూరి సాయిరాం, నూకల సుగుణమ్మ, కుంకు సులోచన, వేమూరి నాగవేణి, భానోతు లలిత, కొదమగుండ్ల సరిత, షేఖ్ షానవాజ్ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్షేత్రస్థాయి అనుభవం

- విద్యార్థులు బడిబాట వీడి పొలం బాట

నవతెలంగాణ- పెద్ద అడిశర్లపల్లి



బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం ద్వారా విద్యార్థులు క్షేత్రస్థాయి అనుభవాలను పొందవచ్చు అని ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొండమల్లేపల్లి గ్రామీణ ఉద్యానవన శాస్త్రవేత్త సిహెచ్.రాజా గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రెండు నెలలుగా క్షేత్రస్థాయిలో నేర్చుకున్న అనుభవాల నివేదిక ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.కొండా లక్ష్మణ్ బాపూజీ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు బడిబాట వీడి పొలంబాటలో రెండు నెలలుగా మండల కేంద్రంలోనే ఉంటూ మూడేండ్ల పాటు కళాశాలలో నేర్చుకున్న అంశాలను శాస్త్రవేత్తల పర్యవేక్షణలో విద్యార్థులు గ్రామాలలో ఆతిథ్య రైతులను ఎంపిక చేసుకొని ప్రతిరోజు రైతు పంట పొలాలకు వెళ్తూ రైతులు ఆచరిస్తున్న వ్యవసాయ పద్ధతులను తెలుసుకొని అధ్యయనం చేసి, కళాశాలలో నేర్చుకున్న అంశాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంను రైతులకు తెలియజేశారు.రైతులు ప్రభుత్వ కార్యాలయాలలో పొందే ప్రయోజనాలను తెలుసుకున్నారు. గ్రామాలలో సాగు చేయబడిన పంటలను, నేల స్వభావాలను విద్యార్థులు ముగ్గుల రూపంలో చిత్రపటాలు వేసి నివేదిక సమర్పించారు. వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి,మండల అభివృద్ధి అధికారి చంద్రమౌళి, శాస్త్రవేత్త జి. జ్యోతి, విద్యార్థులు సాయి ప్రసాద్, వేముల వివేక్, వర్షిత్ రెడ్డి, తరుణ్ తేజ్, సత్య కౌశిక్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అడ్మిషన్లకు దరఖాస్తులు

నవతెలంగాణ -దేవరకొండ

గిరిజన గురుకుల మహిళ డిగ్రీ కళాశాల లో ప్రథమ సంవత్సరం 2024 -25 విద్యా సంవత్సరం అడ్మిషన్లకు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్యామల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 12 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఏప్రిల్ 28న ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహించినట్లు ఆమె తెలిపారు. వివరాలకు వెబ్సైట్లో సందర్శించాలని కోరారు.

ఎల్ఆర్ఎస్ పేదలకు ఉచితంగా ఇవ్వాలి

నవతెలంగాణ-ఆలేరు టౌన్



కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్ఆర్ఎస్ ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ నాయకురాలు మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసన సభ్యురాలు, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేసినారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, కల్లూరి రామచంద్ర రెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, ఆలేరు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య,, గంగుల శ్రీనివాస్ యాదవ్, బీసు చందర్ గౌడ్, బోట్ల యాదగిరి, పోలగాని వెంకటేష్ గౌడ్, మరియు ఎంపీపీ జడ్పీటీసీలు పల్లె వెంకట్ రెడ్డి, గోపాల్ గౌడ్, తోటకూరి అనురాధ, ఆలేరు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మొరిగాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలను పరిష్కరించే వినూత్న కార్యక్రమం రైతు నేస్తం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవ తెలంగాణ -నకిరేకల్

రైతు వేదిక లకు, వీడియో కాన్ఫరెన్స్ అను సంధానం ద్వారా రైతుల సమస్యల ను పరిష్కరించే వినూత్న కార్యక్రమం రైతు నేస్తం అని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని చందుపట్ల రైతు వేదిక క్లస్టర్ లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా మూడేళ్లలో 26 01 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను 97 కోట్లతో ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. మొదటి దశలో 110 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రూ. 4. 07 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ప్రతి మంగళవారం శుక్రవారం విస్తరణాధికారులు రైతులతో రైతు నేస్తం కార్యక్రమం అమలవుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఏడిఏ రామారావు నాయక్, ఏవో జానిమియా, ఏఈవోలు లింగయ్య నాగరాజు, ఇదయతుల్లా, బి.టి.ఓ విక్రమ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

డేట్ అయిపోయిన ఐస్‌క్రీమ్‌లు సీజ్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో బెర్రీ ఐస్ క్రీమ్ పార్లర్ పై ఎస్ఓటి పోలీసులు బుధవారం దాడి చేశారు. డేట్ అయిపోయిన ఐస్ క్రీములు,ఎలాంటి పర్మిషన్ లేకుండా బేర్రి ఐస్ క్రీమ్ పార్లర్ ను నడుపుతున్న ఉప్పల్ ప్రాంతానికి చెందిన గౌనె శ్రీనివాస్ బేర్రి ఐస్ క్రీమ్ యజమాని ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన చంద్ర సైరా అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి లక్ష రూపాయల విలువ గల ఐస్క్రీమ్ లను సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారు.

భువనగిరి పార్లమెంట్ కోకన్వీనర్‌గా మహేందర్

నవతెలంగాణ-అడ్డ గూడూరు

మండల పరిధిలోని కంచనపల్లి గ్రామానికి చెందిన చెడే మహేందర్‌ని బుధవారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి సురభి ద్వివేది మరియు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి చెడే మహేందర్‌ని భువనగరి పార్లమెంట్ కో కన్వీనర్‌గా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నియమకానికి సహకరించిన టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న భువనగరి పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు.

మంచి సంకల్పమే మానసిక ప్రశాంతత : మాజీ ఎమ్మెల్యే

- 9వ వరకు ద్వాదశ జ్యోతిర్లింగాల దివ్య ప్రదర్శన

నవతెలంగాణ-మిర్యాలగూడ



మంచి సంకల్పంతో ఉండడం వలనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక ఎన్ఎస్పీ క్యాంపు గ్రౌండ్లో జ్ఞాన సూర్యభవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వాదశ జ్యోతిర్లింగల దివ్య ప్రదర్శనను రాజయోగిని బికే శకుంతల అక్కయ్య తో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మంచి మనసుతో ఉండాలని ఆధ్యాత్మిక చింతనతో వెలగాలని కోరారు. జీవితంలో నిత్యం ఎన్నో ఒడిదుడుకులు వస్తుంటాయని వాటిని ఎదుర్కొనేందుకు ఇలాంటి ధ్యానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి కుటుంబాన్ని సమాజాన్ని మంచి మార్గంలో నడిచే విధంగా తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రజల్లో మార్పు తీసుకు రావడంతో పాటు కుల వర్ణ వివక్ష లేకుండా బ్రహ్మకుమారి సూచనలు సలహాలను పాటించాలని కోరారు. మహాశివరాత్రి ప్రాముఖ్యత విశిష్టత వివరించడం అభినందనీయమన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ దివ్య ప్రదర్శనను ప్రతి ఒక్కరు తిలకించి జ్ఞానం పొందాలన్నారు. 9వ తేదీ వరకు ఈ ప్రదర్శన జరుగుతుందని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ స్థానిక అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, శివాలయం చైర్మన్ బండారు కుశలయ్య, అసోసియేషన్ కార్యదర్శి వెంకటరమణ చౌదరి, సంతోష్, చిల్లంచర్ల శ్రీనివాస్, బ్రహ్మకుమారి ప్రతినిధులు స్పందన, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ, వినోద్, జాయిని ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి పరుగులు

జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం దామెర గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను చౌటుప్పల్ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా చిలుకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల లోపు సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టులతో చెప్పారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ దామెర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పునుతుల నరసింహ,సరిపల్లి యాదయ్య,నిమ్మల ప్రభాకర్, సాతిరి మధు,త హర్పునూరి గిరి,సాతిరి విశ్వచందర్, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

గ్యాస్ పుస్తకం, రసీదు విధిగా సేవా కేంద్రాలకు తీసుకురావాలి

- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వం ప్రకటించిన గ్యారంటీలలో ఒకటైన 500 రూపాయలకు ఎల్పిజి గ్యాస్ సిలిండర్ పొందగోరే లబ్ధిదారులు ప్రజాపాలన సేవాకేంద్రాలకు ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ పుస్తకంతోపాటు, ఇటీవల బుక్ చేసుకున్న గ్యాస్ సిలిండర్ రసీదుతో సహ రావాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాపాలన సందర్భంగా స్వీకరించిన దరఖాస్తులలో ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ నంబరు, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే వినియోగదారులు జీరో బిల్లు పొందగోరే వారి దరఖాస్తులలో వినియోగదారు నంబర్ల సవరణ కోసం అన్ని ఎంపీడీవో కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా పాలన సేవా కేంద్రాలకు వినియోగదారులు కేవలం ఎల్పిజి కనెక్షన్ పుస్తకాలను మాత్రం తీసుకొస్తున్నారని, అలా కాకుండా ఈ మధ్యకాలంలో బుక్ చేసుకున్న గ్యాస్ సిలిండర్ రసీదు తో సహ ఎంపీడీవో కార్యాలయంలోని సేవా కేంద్రాలకు వచ్చి వారి ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ కు సంబంధించిన దరఖాస్తులో అప్డేట్ చేయించుకోవాలని తెలిపారు.

హింస, వేధింపుల నిర్మూలనకోసం కృషి చేయాలి

నవతెలంగాణ -పెద్దవూర

స్త్రీలు, బాలికల పట్ల జరుగుతున్న హింస, వేధింపుల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి తమ వంతు కృషి అందించాలని అనుముల ప్రాజెక్టు ఐసిడిఎస్ అధికారి గంధం పద్మావతి అన్నారు. బుధవారం అంతర్జాతీయ స్త్రీల హక్కుల పరిరక్షణ, స్త్రీ హింస,మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా మండలంలోని జెడ్పీ హెచ్ఎస్ చలకుర్తి ఉన్నత పాఠశాల లో లింగ వివక్షపైమహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేదిక నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీలు, బాలికల పట్ల శారీరక, మానసికంగా ఏ రూపంలో దాడి జరిగినా అది వారి పట్ల హింసేనని,జిల్లా స్థాయి లోకల్ కమిటీ ద్వారా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సఖి కేంద్రం ద్వారా బాధిత మహిళలకు సత్వర సహాయం అందిస్తున్నారని తెలిపారు. మహిళా హెల్ప్ లైన్ 181 నెంబర్ ద్వారా సేవలు అందిస్తున్న తెలిపారు. అనంతరంపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ, సీనియర్ ఉపాధ్యాయురాలు జెస్సికా,సీడీపిఓ ను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఝాన్సీ,ఉమామహేశ్వరి,సైదానాయక్, శ్యాంబాబు, శాంత కుమారి, సహదేవి, షాబుద్దీన్,నారాయణ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు శాంత, యాదమ్మ, మంగమ్మ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ -చిట్యాల టౌన్

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని బుధవారం నల్లగొండ డీటీ సివిల్ సప్లై అధికారి చిట్యాల మండలం వెలిమినేడులో పట్టుకున్నారు. వెలిమినేడు గ్రామంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వాహనాలు తనిఖీ చేస్తుండగా బానోతు శంకర్ కి చెందిన మహేంద్ర ఆటోలో అక్రమంగా 5 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించారు. బియ్యంను వెలిమినేడు గ్రామంలో కొనుగోలు చేసి ఇతర ప్రాంతానికి తరలిస్తుండగా ఆయన లోనికి తీసుకుని విచారణ చేయగా కోళ్ల ఫారం లో అమ్ముతున్నారు. బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రేషన్ బియ్యంను అమ్మినా, కొనుగోలు చేసినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకోబడునని జిల్లా పౌరసరఫరాల అధికారి హెచ్చరించారు.

మహిళలను శక్తి వంతంచేసేందుకే శక్తి వందన్ బిల్లు

నవతెలంగాణ -పెద్దవూర

మహిళలను శక్తిశక్తి వంతం చేసేందుకే పార్లమెంట్ లో మహిళా శక్తి వందన్ బిల్లుకు రాష్ట్ర పతి ఆమోదముద్ర వేశారని బీజేపీ నాగార్జున సాగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కంకణాల నివేదిత రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రం లోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో శక్తి వందన్ బిల్లు పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించిన కార్యక్రమాన్ని స్క్రీన్ పై మహిళా కార్యకర్తలకు చూపించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక్‌సభ, రాజ్యసభల ఆమోదం పొందిన నారీ శక్తి వందన్ చట్టం బిల్లును తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారని తెలిపారు.ఈ బిల్లు సెప్టెంబర్ 20న లోక్‌సభలో, సెప్టెంబర్ 21న రాజ్యసభలో ఆమోదం పొందినదని అన్నారు. ఈ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని తెలిపారు.ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు లభిస్తాయన్నారు..ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు ఏరుకొండ నర్సింహ, మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్లు మేకల స్వాతి, పద్మ, పెండోటి శిరీష, కత్తి శంకర్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ- చిట్యాలటౌన్

మండలంలోని నేరడ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలనా దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా ,అధికారులుగా ,ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. కలెక్టర్ గా వి. శ్రీకాంత్, ఎమ్మెల్యేగా వి మణికంఠ డీఈఓ గా జోష్నా ఎంఈఓ గా మహతి ప్రధానోపాధ్యాయులుగా టి ప్రతిప్ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరచిన వారందరికీ బహుమతులు ప్రధానం చేశారు. బహుమతుల దాతలు మాజీ సర్పంచ్ దుబ్బాక శోభ వెంకట్ రెడ్డి ,మాజీ ఉప సర్పంచ్ వి నరసింహ, దుబ్బాక జితేందర్ రెడ్డి లకు పాఠశాల తరఫున ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ సత్తయ్య, ఉపాధ్యాయులు ఎస్ మాధవిలత, ఎన్ వనజ, ఆర్ రామలింగయ్యలు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికునికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

నవతెలంగాణ -కట్టంగూర్

తాటిచెట్టి పైనుండి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయాల పైన గీత కార్మికునికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలి కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగోని సీతా రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని తిరువన్నాల గ్రామానికి చెందిన పొడిచేటి పాపులు కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి కింద పడటంత తీవ్ర గాయాల పాలయ్యాడని అతని కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ప్రభుత్వమే పూర్తి వైద్య చికిత్స అందించి పాపులు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, మండల కమిటీ సభ్యులు గుడుగుంట్ల రామక్రిష్ణ ఉన్నారు

స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-నకిరేకల్

స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి కేంద్రంలోనిబీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీను గౌడ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక గుడిపాటి ఫంక్షన్ హాల్ లో శక్తివంతం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ముద్ర యోజన, ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన సుఖన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, పోషణ అభియాన్ వంటి పథకాల ద్వారా మహిళా సాధికారత చేకూర్చారన్నారు. చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ లు కల్పించబడిందన్నారు. ఏడు లక్షల స్వయం సహాయక సంఘాలకు 65 వేల కోట్ల రుణాలు అందజేయడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొండ భవాని ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు యానాల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు జిల్లా దాకయ్య, వెంకట్ రెడ్డి, కొండేటి శ్రీను, చనగని రాములు, నలిమెల లక్ష్మయ్య, చెనగోని నాగయ్య, నడికుడి నవీన్, సిద్దోజు ఉపేంద్ర చారి, ఆకవరం బ్రహ్మాచారి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌కు చేరిన బీసీల పాదయాత్ర

నవతెలంగాణ-నకిరేకల్

బీసీలకు చట్టసభల్లో వాటా కోసం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ నుండి ప్రారంభించిన పాదయాత్ర బుధవారం నకిరేకల్ కు చేరుకుంది. ఈ సందర్భంగా పాదయాత్ర బృందానికి సంఘీభావం తెలిపారు. సంఘీభావం తెలిపిన వారిలో ఉమ్మడి జిల్లా తెలంగాణ బీసీ యూత్ జిల్లా అధ్యక్షుడు జిల్లా కుశలవ, మండల అధ్యక్షుడు కొంగరి సురేష్, రామకృష్ణ, రాములు, సైదులు ఉన్నారు.

పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాడుదాం

నవతెలంగాణ - నకిరేకల్

మోడీ ప్రభుత్వం పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా మహిళలందరూ పోరాడాలని పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరి ఉపేంద్ర పిలుపునిచ్చారు. బుధవారం అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవాన్ని పురస్కరించుకొని పి ఓ డబ్లు ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ మహిళ పోరాటాలను నిర్వహించాలన్నారు. తమ జీవితాలను ఎంపిక చేసుకునే హక్కుపై పితృస్వామ్య సంకెళ్ల బలోపేతం చేసే మనువాద భావజాలాన్ని అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వం, బిజెపి పాలిత రాష్ట్రాలు ఆచరణాత్మక చర్యలు తీసుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు నాయకులు ఎం. శిరీష, మాధవి, స్వరూప, చైతన్య, నవ్య, ధనలక్ష్మి, మణి,లలిత పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలోని శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద బుధవారం నూతన ధ్వజస్తంభ పునః ప్రతిష్ట కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది. భక్తుల శివనామ స్మరణతో దేవాలయ ప్రాంగణం మొత్తం మారు మోగుతుండగా, వేద పండితుల మంత్రోచ్ఛరణతో ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. ఏకశిలా ధ్వజస్తంభాన్నీ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ మూడు లక్షల పైచిలుకు రూపాయలు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ముగింపు

నవ తెలంగాణ-గుడిపల్లి

మండలంలోని కొదండ పురం గ్రామంలో గల పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన జాతర బుధవారం ఏకాంత సేవలు తెల్లవారు జామున దోప ఉత్సవంతో జాతర ముగుస్తుందని ఆలయ కమిటీ చైర్మన్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి తెలిపారు.జాతర ప్రశాంతంగా నిర్వహించడంలో తనకు సహకరించిన పోలీస్ సిబ్బందికి,ఆలయపాలకవర్గసభ్యులకు,వాలంటీర్లకు,భక్తులకు,ప్రజకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస చార్యులు,కమిటీ సభ్యులు పోలే ఇందిరా,బొడ్డుపల్లి వెంకటరమణ చారి,పోశం రెడ్డి సైదిరెడ్డి,నక్క భిక్ష మయ్య,ఇంద్రకంటి లక్ష్మయ్య, బాలబోయిన వెంకటయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-శాలిగౌరారం

మండలంలోని గురజాల గ్రామంలో దాదాపు కోటి రూపాయల వ్యయం తో పున: ప్రతిష్ఠించిన శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వనాథేశ్వర స్వామి మహోత్సవాలు ఈ నెల నుంచి 25 నుంచి 27 వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ సందర్భంగా పునః ప్రతిష్ట మహోత్సవ పోస్టర్ ను బుధవారం కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు గుండా శ్రీనివాస్, మారం వేణుగోపాల్ రెడ్డి,ననుబోతు అంజయ్య,ఎం పి టి సి నక్క శంకరమ్మ-మల్లేష్, మాజీ ఎం పి టి సి కోక యాదయ్య,గ్రామ పురోహితులు కొడవటికంటి సుబ్రమణ్య శర్మ,కమిటీ సభ్యులు పొన్నబోయిన వెంకన్న,యల్లకంటి యాదయ్య,పనికర కమలాకర్,మిట్టపెల్లి నర్సయ్య, అలకుంట్ల కృష్ణ, నిమ్మనగోటి అంతయ్య,యల్లకంటి సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్ని దోచుకునేందుకేనా ఎల్ఆర్ఎస్ :చిరుమర్తి

నవతెలంగాణ -నకిరేకల్

ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల మంది దరఖాస్తుదారులపై కనీసం లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.20వేల కోట్ల వరకు భారాన్ని మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. బుధవారం నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నకిరేకల్ మెయిన్ సెంటర్ లో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూఎల్ఆర్ఎస్‌ను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉచితంగా అమలు చేస్తామంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్... అధికారంలోకి రాగానే ప్రజలను పీడిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా మ్యానిఫెస్టోలో 420 హామీలు, 6 గ్యారెంటీలను ఇచ్చారని, కానీ బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలనే కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.ప్రజల నుంచి ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల రెగ్యులరైజేషన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, జెడ్పిటిసిలు మాదా ధనలక్ష్మి నగేష్ గౌడ్, తలారి బలరాం, మండల అధ్యక్షులు ప్రగడపు నవీన్ రావు, వెంకట్ రెడ్డి, ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి పాల్గొన్నారు.

టెక్నికల్ రాష్ట్ర కోకన్వీనర్‌గా లక్ష్మణ్ నాయక్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ స్టూడెంట్స్ కో కన్వీనర్ గా రమావత్ లక్ష్మణ్ నాయక్ ఎన్నికైనట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించినటువంటి సమావేశంలో ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. తన ఎన్నికను ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేయడం జరిగిందని తన ఎన్నికలకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో టెక్నాలజీ పాత్ర ఆర్టిఫిషియల్ పాత్ర చాలా కీలకమని మానవ జీవితాలను సాంకేతిక పరిజ్ఞానం మరింత సరళతరం చేసిందన్నారు.

దిలావర్ పూర్‌లో వైద్య శిబిరం

నవతెలంగాణ-మిర్యాలగూడ

దామరచర్ల మండలంలోని దిలావర్ పూర్ గ్రామంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న ప్రజల సమస్యలను శాసనసభ్యులు బిఎల్ఆర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి దామరచర్ల ప్రభుత్వ ఆస్పటల్ డాక్టర్ నాగేశ్వరరావుతో గ్రామంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపిటిసి ల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి హెల్త్ క్యాంపు ను ప్రారంభించి మాట్లాడారు. వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న ప్రజలందరికీ పరీక్షలు చేయించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, అంజమ్మ, సరిత, శారదా, జానమ్మ పాల్గొన్నారు.

మహిళా సాధికారత పై అవగాహన

నవతెలంగాణ –చిట్యాల టౌన్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలంలోని వట్టిమర్తి, పెద్ద కాపర్తి అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా, పారిజాత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు ఒక మహిళ చదువుకుంటే తన కుటుంబము తద్వారా గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆడపిల్లలను మగ పిల్లలతో సమానంగా చదివించాలని, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిటీ స్రవంతి, పెదకాపర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత రాణి, ఏఎన్ఎం నాగరాణి ,అంగన్వాడీ టీచర్లు ఏ ఇందిరా, అరుణ, సుజాత, గీత ,కవిత,ఆశా వర్కర్లు రజిత తదితరులు పాల్గొన్నారు.

మెయిన్ రోడ్డు పై, డివైడర్ సెంట్రల్ లైటింగ్ సిస్టం

నాలుగు కోట్ల నిధులు విడుదల త్వరలో పనులు ప్రారంభం

నవతెలంగాణ- తుంగతుర్తి

తుంగతుర్తి మండల కేంద్రంలో మెయిన్ రోడ్ పై డివైడర్ ఏర్పాటుచేసి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరయ్యాయని ఆర్ అండ్ బి ఎస్ ఈ రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం అధికారులతో కలిసి మెయిన్ రోడ్డు పై ఉన్న బ్రిడ్జి తో పాటు రోడ్డును పరిశీలించి మాట్లాడారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం నుండి కోర్టు వరకు రోడ్డును వెడల్పు చేసి డివైడర్ ఏర్పాటు చేస్తామన్నారు.అలాగే ఇట్టి రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని నేషనల్ హైవే వరకు పొడిగిస్తున్నట్లు తెలిపారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి హైవే వరకు రెండు కిలోమీటర్ల 200 మీటర్లు వరకు దీనికోసం నిధులు విడుదల అయ్యి టెండర్ కూడా పూర్తి అయిందని త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి ఈ పద్మావతి, ఏఈ యుగంధర్, మాజీ సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్రావు,కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ,కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

నవతెలంగాణ- సూర్యాపేట రూరల్

మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి కాకతీయుల నాటి ఎరకేశ్వర స్వామి దేవాలయంలో నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిసాయి. అర్చకులు పులి హరిప్రసాద శర్మ ఆధ్వర్యంలో ఈ నెల 4న ప్రారంభమైన ఉత్సవాలు అభిషేకాలు, ప్రతిష్ట విగ్రహాల ఊరేగింపుతో పాటు భక్తి శ్రద్ధలతో యంత్రం, మూర్తి ప్రతిష్ట, దిష్టి కుంభం, పూర్ణాహుతి కార్యక్రమాలతో ముగిసాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాకేష్ గౌడ్-సుశ్మ, కనకసుబ్రమణ్య శ్రీనివాసశర్మ-లక్ష్మి, చుండి కేశవరెడ్డి- రమాదేవి, మాటూరి గోపాలకృష్ణ-రాధ దంపతులతో పాటు పలువురి దాతల సహకారంతో ప్రతిష్ట ఉత్సవాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు నందీశ్వర శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కొట్ల సైదులు, కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్, డైరెక్టర్లు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నిరసన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్)కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పిలుపుమేరకు పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మరియు ఎంపీపీలు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రస్తుతం ఉన్న మంత్రులు బట్టి విక్రమార్క ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తామని చెప్పారని అదేవిధంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఉచితంగా భూములు క్రమబద్ధీకరిస్తామని తెలియజేశారన్నారు. ఎన్నికల అనంతరం ప్రస్తుతం డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. పెండింగ్ ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31లోగా క్రమబద్ధీకరించాలని ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు జెడ్పిటిసిలు ఎంపీపీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో సీతారామచంద్రస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా బుధవారం దేవాలయ చైర్మెన్ అన్నెం చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వైస్ చైర్మెన్ అన్నెం వెంకట్ రెడ్డి, ముఖ్య అతిథి పిఏసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాస్, దేవాలయ మాజీ చైర్మన్లు కొప్పుల వెంకట శేషగిరిరావు ,కొప్పుల వెంకటరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ బెల్లంకొండ బ్రహ్మం, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, కొప్పుల సుభాష్ రెడ్డి, అన్నెం పాపిరెడ్డి, అన్నెం నరసింహారెడ్డి, కొప్పుల కోటిరెడ్డి, సుబ్బారెడ్డి, ఆదినారాయణ రెడ్డి ,సాగర్ రెడ్డి, కొప్పుల వెంకటరెడ్డి, అన్నెం అంజిరెడ్డి, కొప్పుల లక్ష్మారెడ్డి, అన్నెం సంజీవరెడ్డి, వీర నాగిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

దరఖాస్తులను ఆన్లైన్‌చేసి రసీదు ఇవ్వాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ప్రజాపాలనలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్ చేసి రసీదు ఇవ్వాలని ఆర్డీవో శ్రీనివాసులకు డీసీపీ మాజీ ఉపాధ్యక్షుడు షేక్ మన్సూర్ అలీ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన సేవా కేంద్రాలు ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు ఆన్లైన్ చేసి రసీదులు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు ముందుకు తీసుకెళ్లాలి అన్నారు. పట్టణంలోని మున్సిపాలిటీలో దరఖాస్తుల స్వీకరించి ఆన్లైన్ చేస్తున్నారే తప్ప దరఖాస్తుదారుడికి రసీదులు ఇవ్వటం లేదని అన్నారు. రసీదు ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని ఆర్డీవోకు విజ్ఞప్తి చేశారు.

రైతునేస్తం రైతువేదికలకు వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతునేస్తం రైతువేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమం మండల పరిధిలోని కాపుగల్లు రైతు వేదికలో బుధవారం ప్రారంభమైనది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రజనీ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ఒక రైతు వేదికకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేయడం జరిగిందని, రాష్ట్రంలో 110 నియోజకవర్గాలలో ఈ వీడియో కాన్ఫరెన్స్ సిస్టం బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. నియోజకవర్గంలో కాపుగల్లు రైతు వేదికలో రైతులకు శాస్త్రీయ విజ్ఞానాన్ని పరిశోధన కేంద్రాల నుంచి నేరుగా అందించాలనే ఉద్దేశంతోటి ఈ వీడియో కాన్ఫరెన్స్ యూనిట్‌ని మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి నోడల్ అధికారి కిషన్, సహాయ వ్యవసాయ సంచాలకులు రాజగోపాల్ రావు, మండల ఎంపీపీ మల్లెల రాణి, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, సహకార సంఘం చైర్మన్‌లు ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి, నంబూరి సూర్యం, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, అన్ని మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు, నియోజకవర్గంలోని అన్ని మండలాల రైతులు, తుమాటి వరప్రసాద్ రెడ్డి, రేపూరి వెంకటాచారి, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కాకతీయుల కళావైభవం.. నాగుల పహాడ్ శివాలయాలు

శతాబ్దాలు గడిచినా చెక్కు చెదరని శిల్పకళ

నేటి నుండి ప్రారంభమవనున్న జాతర ఉత్సవాలు

నవతెలంగాణ-పెన్ పహాడ్

కాకతీయుల కళా వైభవానికి ప్రతీకగా నాగుల పహాడ్ శివాలయాలు నిలుస్తున్నాయి. శిల్పకళా విశిష్టతతో నిర్మితమైన ఈ ఆలయాలు మండల పరిధిలోని నాగుల పహాడ్ గ్రామంలో ఉన్నాయి. ఈ ఆలయాలు రాజధానికి 140 కిలోమీటర్లు, హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై గల సూర్యాపేట జిల్లా కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. ఈ ఆలయాల నిర్మాణంలోని చిత్ర కౌశలం, శిల్పకళా నైపుణ్యం ఓ మహా అద్భుతం. ఈ కాకతీయ శిల్పకళా చాతుర్యం ఇన్నేళ్ళు గడిచినా, ఈ నాటికి చూపరులకు అమితానందాన్ని కలిగిస్తుంది. రామాయణ, మహా భారత ఘట్టాలు, నాట్య శాస్త్రమంతా మూర్తీభవించినట్లుగా, స్థంబాలమీదా, కప్పుల మీదా కనబడుతుంది. నల్లరాతి నాట్యకత్తెల వలే ఆ విగ్రహాల అలంకరణాలు, వాటి త్రిభంగీ నాట్య భంగిమలూ శిల్పకారుల్నే సమ్మోహితుల్ని చేస్తున్నాయి. ముఖ్యంగా నామేశ్వర, ఐతేశ్వర, కాటేశ్వర నామాలతో త్రికూటేశ్వర ఆలయంతో పాటు దేశంలోనే అతి తక్కువగా ఉన్న వీర భద్ర స్వామి ఆలయాలు జంటగా నాగులపహాడ్ గ్రామంలో మూసీ నది ఒడ్డున నిర్మింపబడ్డాయి. నల్లగొండ జిల్లాలోని పానగల్ ఛాయా సోమేశ్వర ఆలయాలకు దీటుగా మూసీ నది ఒడ్డున నిర్మితమైన నాగులపహాడ్ త్రికూటేశ్వర శివాలయాలకు భక్తుల రద్దీ నానాటికి పెరుగుతుంది. ఇప్పటికే మహాశివరాత్రిని పురస్కరించుకొని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. విద్యుత్ దీపకాంతులతో దేవాలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. నేటి నుంచి మహా శివరాత్రి రోజున ఉదయం 4గంటలకు గణపతి హెూమంతో పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.

కనువిందు చేయనున్న క్రీడా-సాంస్కృతిక కార్యక్రమాలు

మహా శివరాత్రి సందర్భంగా ప్రతీ ఏటా ఈ ఆలయ ఆవరణలో మూడు రోజుల పాటు జరిగే జాతరలో జరిపే క్రీడా-సాంస్కృతిక పోటీలు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణ. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో కబడ్డీ, కోలాటం, నాటికలు వంటి పోటీలను నిర్వహకులు ఏటా నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా కబడ్డీ, కోలాటం వంటి క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సంకరమద్ది సుధీర్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

ఎల్ఆర్ఎస్‌పై భట్టి మాటలు.. వట్టి మాటలేనా

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ -నల్గొండటౌన్

ఎల్ఆర్ఎస్‌పై ఉప ముఖ్యమంత్రి భట్టి మాటలు వట్టి మాటలయ్యాయని.. ఉత్తమ్ కుమార్ ముచ్చట ఉత్త ముచ్చటేనని జిల్లా పరిషత్ ఛైర్మెన్ బండా నరేందర్ రెడ్డి నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఎద్దేవా చేశారు.బారుకు వెళ్లడమే తెలిసిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గతంలో కోర్టుకు వెళ్ళారని.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 20 వేల కోట్ల దోపిడీకి కుట్ర చేస్తే ఎక్కడకి పోతాడో చెప్పాలని వారు ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్లోబి ఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు స్థానిక బీఆర్ఎస్ నాయకత్వం ధర్నా కార్యక్రమం చేపట్టింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మెన్ బండా నరేందర్ రెడ్డి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెసు అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని తప్పుడు హామీ ఇచ్చి నేడు అధికారంలోకి రాగానే సామాన్య ప్రజలపై దాదాపు రూ.20 వేల కోట్ల బాదుడుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని మండిపడ్డారు. ఉత్తర కుమారుల పాలనలో తెలంగాణ ఎడారిగా మారుతుందని నీళ్ల లేక పొట్టకొచ్చిన పంటలను కాపాడుకునేందుకు రైతులు ట్యాంకర్లతో నీళ్ళు తెచ్చుకుంటున్నారని, ఇంత జరుగుతున్నా గుంపుమేస్త్రీ ప్రభుత్వం ఏం చేస్తుందనీ వారు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, కల్లు గీత కార్పొరేషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్ ,కనగల్ ఎంపీపీ కరీం పాషా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, చీర పంకజ్ యాదవ్, బొర్ర సుధాకర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ జడ్పిటిసి తండు సైదులు గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, ఫరీదొద్దీన్, జమాల్ ఖాద్రి, మైనం శ్రీనివాస్, నార బోయిన బిక్షం పెటిక ఉమామహేశ్వర్ కౌన్సిలర్ లు యామా కవిత దయాకర్, మారగొని గణేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కార్యదర్శి సందినేని జనార్ధన్ రావు, తిప్పర్తి నల్గొండ కనగల్ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగొని యాదయ్య, దేప వెంకటరెడ్డి, ఎంపీటీసీలు, సందీప్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పిన్నపరెడ్డి మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు.

తాగునీటి కష్టాలు తీర్చడానికి కృషి: ఎంపీపీ

నవతెలంగాణ-పాలకీడు

మండలంలో త్రాగునీటి కష్టాలు తీర్చడానికి మంత్రి ఉత్తమ్ సహకారంతో కృషి చేస్తున్నామని ఎంపీపీ భూక్యా గోపాల్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి శంకర్ సమక్షంలో ఎంపీడీఓ లక్ష్మి అధ్యక్షతన జరిగిన గ్రామాల త్రాగునీటి సమస్యల సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వేసవి రాకముందే మండలంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి, గ్రామాలలో జీవరాశులకు త్రాగటానికి, నిత్యావసరాలకు నీరు దొరక్క అల్లాడుతున్నారన్నారు. మండల పరిషత్ అరకొర నిధులతో కొన్ని గ్రామాల్లో బోర్లు వేసిన ప్రయోజనం లేదన్నారు. గ్రామాలలో టాంకర్‌ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇలాగే ఉంటే వేసవిలో జీవరాశులు త్రాగునీరు లేక అల్లడే పరిస్థితి ఉంటుందని జెడ్పీటీసీ మాలోతు బుజ్జీ మోతిలాల్, మండల పార్టీ అధ్యక్షుడు ఎన్. వి సుబ్బారావు, ఎంపిటిసి లు మీసాల ఉపేందర్, పిన్నెల్లి ఉపేందర్ రావు, రమావత్ కవిత నీమా నాయక్‌లు మంత్రి ఉత్తమ్ కు సమస్యను వివరించగా మంత్రి వెంటనే మండలంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి రూ.65 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. గ్రామాలలో చేతిపంపుల మరమ్మతులు, మోటర్ల పని విధానం, పైప్ లైన్లు మరమ్మతులు వివరాలు గుర్తించాలని ఏఈ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్,ఎంపిఓ దయాకర్ యాదవ్, ఏ ఈ మహేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

ఆర్లగూడెం కొండాపురం మధ్య ఎన్ఎస్‌పీ బ్రిడ్జి నిర్మించాలి

నవతెలంగాణ-చిలుకూరు

ఆర్లగూడెం కొండాపురం గ్రామాల మధ్య ఉన్న ఎన్ఎస్‌పీ కాలవపై నూతన బ్రిడ్జి నిర్మించాలని బుధవారం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు హుజూర్నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్‌రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నుండి కొండాపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేయాలని కొండాపురం గ్రామంలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని హైదరాబాదులోని న్యూ ఎమ్మెల్యే కోటర్స్‌లో కలిసి వివరించడం జరిగిందని తెలిపారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వీలైనంత త్వరలో అన్ని పనులను అమలయ్యేలా కృషి చేస్తానని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి వట్టికూటి చంద్రకళ నాగయ్య, కానగు సత్యనారాయణ, నెమ్మది క్రాంతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ - మద్దిరాల

మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు సుల్తాన్ నరేష్ ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రిని పంపిణీచేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మార్తా క్రిష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తీర్ణత శాతం సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు, జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితునికి పది లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

నవతెలంగాణ -నకిరేకల్

తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలైన కట్టంగూరు మండలం చెరువు అన్నారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు పొడిచేటి పాపయ్యకు రూ. పది లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు. గీత కార్మికులు వృత్తి కోసం తాటి చెట్లు ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడి చనిపోతున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి సేఫ్టీ మొక్కులు గీత కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఆర్టీసీ డిపోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని (మార్చి8) పురస్కరించుకొని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉత్తమ మహిళా కండక్టర్‌లు గురు లక్ష్మి, శైలజ, వెంకటలక్ష్మి లను సూపర్వైజర్లను, ప్రయాణికులను శాలువాలతో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శైలజ సత్కరించి, మెమంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ డి శ్రీహర్ష అసిస్టెంట్ మేనేజర్ సైదులు మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- ప్రజల్ని దోచుకునేందుకేనా ఎల్ఆర్ఎస్..?
- మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ- మునుగోడు

కాంగ్రెస్ అధికారంలో వల్లకాని హామీలు ఇచ్చి అమలు చేయడంలో పూర్తిగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు . బుధవారం ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉచితంగా అమలు చేస్తామంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజలను పీడిస్తున్నారని మండిపడ్డారు. ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల మంది దరఖాస్తుదారులపై కనీసం లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.20వేల కోట్ల వరకు భారాన్ని మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా మ్యానిఫెస్టోలో 420 హామీలు, 6 గ్యారెంటీలను ఇచ్చారని, కానీ బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలనే కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల నుంచి ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి , ఎంపీపీ లు కర్నాటి స్వామి యాదవ్ , పల్లె కళ్యాణి , జడ్పీటీసీలు కర్నాటి వెంకటేశం , పాశం సురేందర్ రెడ్డి , నారాయణపురం మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య , మండల నాయకులు పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి , ఈద శరత్ బాబు , అయితగోని విజయ్ గౌడ్ , పూలగోని సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేశారని కుందూరు జానారెడ్డి తనయుడు పీసీసీ సభ్యులు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని పీ వీ ఆర్ ఫంక్షన్ హాల్ లో యువజన కాంగ్రెస్ యువ సమ్మేళనం యువజన కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గం ఆధ్వర్యంలో అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ మంత్రి జానారెడ్డి తో దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నుండి నాయకుల వరకు సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఆయన కార్యకర్తలను ఆదుకొని అత్యవసర పరిస్థితుల్లో అభయహస్తం అందించారని తెలిపారు. బాలునాయక్ లాంటి వ్యక్తిని తయారు చేసింది జానారెడ్డి అన్నారు .రాబోవు రోజుల్లో పార్లమెంటు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా, అభ్యర్థి ఎవరైనా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ,పార్టీ శ్రేణులు, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాలను గౌరవిస్తూ తన గెలుపును కృషి చేసిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని తెలిపారు. తన గెలుపు 32 వేలు మెజార్టీ వచ్చిందని, పార్లమెంటు సభ్యుడు మెజారిటీ ఐదు లక్షలు ఉండాలని తెలిపారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి.పార్లమెంట్ ఇంఛార్జి కోర్ర రామ్ సింగ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణలు మాట్లాడారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలను స్థానిక సంస్థ ఎన్నికల్లో గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు అరుణ్ మీర్జా, నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరీ రాజా రమేష్ యాదవ్, చిత్రియాల పిఎసిఎస్ ఛైర్మన్ జాల నరసింహారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ ఎంఎస్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీ సర్పంచ్ పున్నవెంకటేశ్వర్లు, బిక్కు నాయక్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ దేవేందర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి నాయకులు జరుపుల లక్ష్మి ,దేవరకొండ మైనంపల్లి ఎంపిటిసి కోర్ర గౌతమి, నాగరాజు ,సుర్జిత్ యాదవ్, అంబేద్కర్, రమేష్ ,వివిఆర్,సేవ.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపు ఏర్పాటు

నవతెలంగాణ-హాలియా

మున్సిపాలిటీ ఇబ్రహీంపేట గ్రామంలో తీవ్ర జ్వరాలు ఒళ్ళు నొప్పులతో ఇబ్బందులు పడుతున్నారు. రెండో వార్డ్ కౌన్సిలర్ ఎడవెల్లి అనుపమ నరేందర్ రెడ్డి బుధవారం మెడికల్ క్యాంప్ ఏర్పాటు జేశారు. ఇబ్రహీంపేట గ్రామ ప్రజలకి,గ్రామంలోనే డాక్టర్ల పర్యవేక్షణలో రక్త పరీక్షలు , కొంతమంది దీర్ఘకాలిక రోగాలు ఉన్నవారికి అలాగే జ్వరాలతో ఒళ్ళు నొప్పులతో ఇబ్బంది పడుతున్న పేషెంట్లకు అవసరమగు మెడిసిన్లు గ్రామంలో అందించారు. క్యాంపు ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు అనుపమ మహేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

అవాజ్ జిల్లా అధ్యక్షులు ఎండి అంజాద్

నవతెలంగాణ-మిర్యాలగూడ

వైద్యం పేరిట ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎండి అంజాద్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడలోని చిన్నపిల్లల ప్రైవేట్ ఆస్పత్రులు వైద్యులు వైద్యం పేరిట పిల్లల ప్రాణాలతో చెలగాటమారుతున్నారని ఆరోపించారు. వైద్యం అందిస్తున్నామని నటిస్తూ వైద్యం అందించకుండా మూడు రోజులపాటు తన తమ్ముడికి కుమారుడిని ఆసుపత్రిలో ఉంచుకొని నిర్లక్ష్యం వహించార ని ఆరోపించారు. చివరికి గుండె సమస్య ఉందని వెంటనే హైదరాబాద్కు తీసుకెళ్లాలని తల్లిదండ్రులకు భయభ్రాంతులకు గురి చేశారని చెప్పారు. ఎలాంటి జబ్బు లేకుండా ఆస్పత్రిలో ఉంచుకొని వేలాది రూపాయలు వసూలు చేశారని చివరికి హైదరాబాద్ కు పంపించి చేతులు దులుపుకున్నారని ధ్వజమెత్తారు.మిర్యాలగూడలో ప్రైవేట్ ఆస్పత్రిలో మాఫియా నడుస్తుందని కనీసం ప్రాథమిక చికిత్స కూడా అందించడం లేదని వైద్యం పేరిట ప్రజల రక్తం తాగుతున్నారని విమర్శించారు.వైద్యం పేరిట డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులపై వైద్యాధికారులు చర్యలు తీసుకొని పేద ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో ఆవాజ్ జిల్లా నాయకులు అఫాన్ అలీ, ఖాజా మొయినొద్దీన్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

నవతెలంగాణ మిర్యాలగూడ

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సెయింట్ జాన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఫిబ్రవరి 18న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులో నాలుగో స్థానం సాధించిన హారిక కు అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి ప్రతిభ పరీక్షలు దోహదపడతాయన్నారు. ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందన్నారు.ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ లాంటి పరీక్షలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్, ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి నుమాన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తి వందన అభియాన్

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలో బుధవారం కెజిఎన్ గార్డెన్ లో మహిళ సాధికారిత, శక్తి వందన అభియాన్ కార్యక్రమం కమలమ్మ జనార్దన్ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు మాధురి చంద్ర, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శక్తి వందనం అభినయ్ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ గుర్తు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, మహిళా జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పన, లక్ష్మి, అనిత రెడ్డి, మౌనిక, అర్చన, చిత్రలేఖ, శైలజ, కనకమ్మ, ప్రేమలత, బుడిగెలతా పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక సాగరమాత

7,8,9తేదీల్లో సాగరమాత జాతర

రెండు తెలుగు రాష్ట్రాలనుండే కాక దేశం నలువైపులా నుండి లక్షల్లో భక్తుల రాక

ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు

నవతెలంగాణ-నాగార్జున సాగర్

సాగర్ లోని కృష్ణా నది తీరాన వెలసిన మేరీ మాత ఆలయ ఉత్సవాలకు ఏర్పాటు పూర్తయ్యాయి .ఈ ఆలయం సర్వమతాల సర్వ మతాల సంగమంగా, ఆధ్యాత్మిక భావనకు ప్రతీకగా వెలుగొందుతున్న సాగర్ మాతా మహోత్సవాలను గురువారం నుండి మూడు రోజుల పాటు జరుపున్నారు.నాగార్జునసాగర్ రైట్ బ్యాంక్ లో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన సాగర్ మాత దేవాలయానికి రాష్ట్రంలో ప్రత్యేకస్థానం ఉంది. కోరికలు తీర్చే తల్లిగా సాగర్ మాతను భక్తులు కొలుస్తారు. సాగర్ ఒడ్డున వెలిసిన మేరీమాతను సాగర్ మాత పేరుతో క్రైస్తవులతో పాటు హిందు – ముస్లిం మతాల వారి నీరాజనాలు సైతం అందుకుంటుంది.దేశములోనే భారతీయ సంప్రదాయ రీతులతో నిర్మించిన తొలి క్రైస్తవమందిరంగా దీన్ని చెబుతారు. ధూప , దీప, నైవేద్యాలు , కొబ్బరికాయలు కొట్టడం, అగర్ బత్తీలు వెలిగించడం, హారతి తలనీలాలు సమర్పించటం వంటి మొక్కులు చెల్లించుకొనే కార్యక్రమాలన్నీ పూర్తిగా హిందు పద్ధతిలో జరిగే క్రైస్తవ ఆలయమిది.భారతీయ సంప్రదాయలకు అనుగుణంగా మందిర నిర్మాణం, గోపురం పై విగ్రహ సంపద రూపదిద్దికున్నాయి.మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామంలో విచారణ గురువుగా పనిచేసిన మొదటి సైమన్ స్వామి ఈ దేవాలయ నిర్మాణానికి నడుంకట్టగా గుంటూరు క్రైస్తవ పీఠాధిపతి బాలసౌరి అన్ని విధాల సహకరించారు .1976 ఫిబ్రవరి 10 వ తేదిన మందిర నిర్మాణానికి శంకుస్థాపన జరుగగా, ఆ తరువాత సంభవించిన వరదలు, కరువు కాటకాల వల్ల మందిర నిర్మాణం ఆగింది. తరువాత సైమన్ స్వామి రెంటచింతల అడవి సంపద నుంచి ధన సహాయం పొంది సాగరమాత ఆలయం నిర్మాణం పూర్తి చేసారు . ఏటా పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సాగరమాత పుణ్యక్షేత్రంలో విచారణ గురువుగా ఉన్న కే.సుందరరాజు, గుంటూరు క్రైస్తవ పీఠాధిపతి బిషప్ గాలిబాలి సహకారంతో పాత మందిరానికి కుడివైపున చర్చినిర్మాణం చేపట్టారు. నూతన చర్చి నిర్మాణానికి 1994 మార్చి 31వ తేదిన శంకుస్థాపన జరుగగా, 1996 మార్చి 9 వ తేదిన బిషప్ గాలిబాలి చేతుల మీదగా ప్రారంభం అయింది. పాత మందిరం హిందు సంప్రదాయరీతిలో అలరారుచుండగా అందుకు భిన్నంగా నూతన చర్చినిర్మాణం పూర్తిగా క్రైస్తవ పద్ధతిలో జరిగింది.సాగరమాత మహోత్సవం కు ఆలయం ముస్తాబైంది. సాగర మాత ఉత్సవాల నేపథ్యంలో మార్చి 7 నుండి 9 వరకు సాగర్ మాత పుణ్యక్షేత్రంలో దివ్య సత్ప్రసాధన నిత్య ఆరాధనలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నారు. ప్రారంభం రోజు ఏడవ తేదీన ఉదయం 5.30 గం.నిమిషాలకు సాగరమాత విచారణ గురువు గురు శ్రీ పామిశెట్టి జోసెఫ్ బాలసాగర్ చే దివ్య బలి పూజ కార్యక్రమం, 6.30గంటలకు గురు శ్రీ తంబి అన్నించే పూజలు, మధ్యాహ్నం ఒంటిగంటకు మహా అన్నదానం, అనంతరం వాక్య పరిచర్య, స్వస్థత ప్రార్థనలు,సాయంత్రం ఐదున్నర గంటలకు గురు శ్రీ అల్లం చిన సైరెడ్డిచే పూజా కార్యక్రమాలు, రాత్రి 7 గంటల 30 నిమిలకు కొవ్వొత్తులతో తిరు ప్రదక్షణ, రాత్రి 8 గంటలకు సాగర మాత కళాకారుల బృందం చే సంసోదు దేలీలు నాటకం నిర్వహించబడుతుంది.ఈ సాగర్ మాతా మహోత్సవాలకు సుమారు 2 లక్షల మంది భక్తులు పాల్గొంటారని అంచనా.దేశం నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు భారీ బందోబస్తు ను ఏర్పాటు చేశారు.రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలయం మొత్తం అందంగా ముస్తాబయింది.

ముమ్మరంగా సాగరమాత తిరునాళ్ళ ఏర్పాట్లు.. సాగర్ మాత చర్చి ఫాదర్ జోసెఫ్ బాల సాగర్మూడు రోజులపాటు జరిగే సాగరమాత జాతర ఉత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా దేశ విదేశాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను ముమ్మరంగా చేపడుతున్నట్లు సాగరమాత విచారణ గురువు జోసెఫ్ బాల సాగర్ అన్నారు. సాగర మాత మహోత్సవానికి వచ్చే భక్తులకు తాగునీరు, మెడికల్ సదుపాయం, ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ప్రత్యేక టెంట్లను ఏర్పాటు చేశామని అన్నారు.

లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ పిలుపు

నవతెలంగాణ-భువనగిరి

లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రక్షించుకుందామని మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ నుండి సిపిఐ కార్యాలయం వరకు మహిళలు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మహిళా సమాఖ్య జెండాను జిల్లా మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ జెండాను ఎగరవేశారు. మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు మాటూరు జానమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బండి జంగమ్మ మాట్లాడారు. అనంతరం ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి కోడలు ఆరుట్ల సుశీలని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షులు గుర్రం రాజమణి ఉపాధ్యక్షులు వడ్లకొండ భారతమ్మ జిల్లా సహాయ కార్యదర్శి ఆరే పుష్ప జిల్లా నాయకురాలు మునుకుంట్ల నరసమ్మ, సరళ, ఉడుతల రమాదేవి, రాచకొండ శోభ, రాగుల విజయలక్ష్మి, దిండిగళ్ళ రుక్మిణి తోపాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

నవతెలంగాణ -తిరుమలగిరి సాగర్

మండలంలోని రంగూండ్ల గ్రామంలో రంగమ్మ గుండ్లలో నూతనంగా వెలసిన శ్రీశ్రీశ్రీ భగుడు పంచాయితన శివాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తదుపరి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ సూర్యభాషానాయక్ ,ఎంపిపి ఆంగోత్ భగవాన్ నాయక్ ,కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ఆంగోత్ బాలునాయక్ ,మాజీ సర్పంచ్ లీలా వతి కోట్యానాయక్, మాజీ ఉప సర్పంచ్ లు బాబురావు ,శ్రీను ,ఇరిగేషన్ రిటైర్డ్ అధికారి సర్దార్, యూత్ అధ్యక్షుడు నరినాయక్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు పాండు నాయక్, తాపీకార్మిక నాయకుడు మంగ్యనాయక్, గ్రామ పెద్దలు హరినాయక్, శంకర్ ,బీజేపీ నాయకులు పాండునాయక్, కిషన, సర్దార్, పంతు నాయక్, హేమ్లానా యక్,స్వామి నాయక్, మహేశ్, గోపాల్ కృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి రాజీనామా చేయాలి

సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

నిలువ నీడలేని నిరుపేదలు గుడిసెలు వేసుకున్న స్థలాన్ని రెడ్డి కమ్యూనిటీ హాలుకు రాసి ఇచ్చిన సూర్యాపేట శాసనసభ్యులు మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ డిమాండ్ చేశారు.బుధవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ లో పార్టీ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి సూర్యాపేట జిల్లా చివ్వేముల మండలం కుడకుడ శివారు ప్రాంతం సర్వేనెంబర్ 126 ప్రభుత్వ భూమిలో పేదలు గత ఐదు సంవత్సరాల నుండి అనేకమార్లు గుడిసెలు వేసి,అప్పటి మంత్రి జగదీశ్ రెడ్డికి, కలెక్టర్ కి అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. 2022 అక్టోబర్లో పేదలు గుడిసెలు వేస్తే అప్పటి అదనపు కలెక్టర్ హేమంత్ పాటిల్ ఎంక్వయిరీ పెట్టి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చూస్తే ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అనుచరులు కొంతమంది వామపక్ష నాయకులు కలిసి పేదలు వేసిన గుడిసెల మీదికి పంపించి గొడవలు సృష్టించి కార్యకర్తల పైన, నాయకుల పైన దాడులు చేయించారన్నారు. పేదలకు అన్యాయం చేసిన జగదీశ్ రెడ్డి తక్షణమే రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిడమర్తి జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక ,పిడిఎస్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ డివిజన్ నాయకులు ఎస్.కే.సయ్యద్ , ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి వాజిద్, జిల్లా కమిటీ సభ్యులు చిత్తలూరు లింగయ్య, పుప్పాల అంజయ్య, పివైఎల్ జిల్లా నాయకులు మచ్చ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.